ఈనాటి
RNI-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com
సంపుటి-1 | సంచిక -7 | ఆదివారం 5 అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati




# జరిమానాల భారం తగ్గిస్తాం

## క్యాంప్ ఆఫీసు నుంచి సభా ప్రాంగణం వరకు 14 కిలోమీటర్ల దూరం ఆటోలో ప్రయాణించిన సీఎం..

## వేర్వేరు ఆటోల్లో సభా ప్రాంగణానికి వచ్చిన డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్,

- ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్...
- ప్రభుత్వం చేసే ప్రతి మంచి పనిని డ్రైవర్లే ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- పరదాలు కట్టుకుని రాలేదు.... దర్జాగా ఆటోలో వచ్చాం..
- చెడుపై మంచి సాధించిన విజయమే పండుగల స్ఫూర్తి..
- దుష్టులు మళ్లీ రాకూడదు.. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు
- 2.90లక్షల డ్రైవర్ల ఖాతాలో రూ 436కోట్ల జమా చేశాం..
- ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమంలో సిఎం చంద్రబాబునాయుడు..



**విజయవాడ, అక్టోబర్ 4:** ఆటో డ్రైవర్ల కోసం ఉబర్ తరహా యాప్ తెస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించి లబ్దిదారులకు చెక్కులు అందించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేశారు. రాష్ట్రంలోని 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశారు. సభా ప్రాంగణంలో డ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కాలను ధరించి సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ..."కూటమి పాలనలో ప్రజల కష్టాలు తీరాయి. సంక్షేమం దరిచేరింది. ఉబర్, ర్యాపిడో వంటి యాప్ లు ఉన్నాయి. వీటి ద్వారా ఆటో డ్రైవర్లు కొంత మేర ఇబ్బంది పడుతున్నారు. వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయలేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి ఆటో డ్రైవర్ల కోసం ఓ యాప్ తెస్తాం. ఆ యాప్ ద్వారా ఆటో డ్రైవర్లకు బుకింగ్ లు వచ్చేలా చూస్తాం. కిరాయి కోసం ఆటో స్టాండుకు వెళ్లి పడిగాపులు పడే అవసరం లేకుండా టెక్నాలజీ ద్వారా సహకారం అందిస్తాం. ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చు పెడతాం.

మిగతా 2లో

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తేలేదు

## లొంగిపోవాల్సిందే

- ప్రభుత్వ పునరావాస ప్యాకేజీ అందుకుంటే వారికే మంచిది..
- అభివృద్ధిని చూసి అడ్డుకోవాలని చూస్తే ఊరుకోం.. కఠిన చర్యలు తప్పవు..
- వచ్చే మార్చి నాటికి రెడ్ టెర్రర్‌కు ముగింపు పలుకుతాం..
- జగదల్‌పూర్ పర్యటనలో కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా..



**రాయ్‌పూర్,అక్టోబర్ 4 :** నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే

మిగతా 2లో

# సూపర్ సిక్స్ ..సూపర్ మోసం

## వాహనమిత్ర పథకం వైసీపీ పెట్టిందే..అబద్ధాలతో మభ్య పెడుతున్న కూటమి..

## చంద్రబాబు తీరు సినిమాల్లో బ్రహ్మనందాన్ని మించుతోంది.

## రోడ్లన్నీ వేశామన్నారు... ఆటోలో నాతో వస్తారా..!

## లోకేష్ సిగ్గులేకుండా మహిళా ఆటో డ్రైవర్‌తో బూతులు మాట్లాడటమేంటీ..? మాజీ మంత్రి పేర్ని నాని..



మచిలీపట్నం, అక్టోబర్ 4 : ఎన్నికల్లో ఇచ్చిన సూపర్-6 హామీలకు తూట్లు పొడిచారంటూ చంద్రబాబు, పవన్, లోకేష్ లపై మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది సూపర్ సిక్స్ కాదని .. అది సూపర్ మోసమని దుయ్యబట్టారు. శనివారం ఆయన మచిలిపట్నంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లకు ఎన్నో హామీలిచ్చారు, ఇప్పుడు చేతులెత్తేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు ఫ్రీ బస్సు అని చెప్పి చంద్రబాబు మోసం చేశాడంటూ పేర్ని నాని నిలదీశారు. చంద్రబాబు ఆటో డ్రైవర్లకు సాధికారిత సంస్థ ఏర్పాటు చేస్తామన్నారు? ఏమైంది?. ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ప్రమాద బీమా చేస్తామన్నారు, చేశారా?. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు రుణాలు ఇప్పిస్తామన్నారు, ఇచ్చారా?. ఆటో మీద చలాన్లు ఉంటే డబ్బులు వేయరా?" అంటూ పేర్ని నాని ప్రశ్నలు గుప్పించారు.చంద్రబాబు, పవన్, లోకేష్ ముగ్గురూ కలిసి మూడు ఖాకీ చొక్కాలేశారు. ఆటో డ్రైవర్ సేవలో పేరుతో డ్రైవర్లకు డబ్బులేశామని చెబుతున్నారు. ఎన్నికల్లో రాష్ట్రమంతా మహిళలకు బస్సు ప్రయాణం ఫ్రీ అన్నారు. ఎవరైనా అడిగితే నా పేరు చెప్పండని చంద్రబాబు చెప్పాడన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే తోలు తీస్తామని సిఎం హెచ్చరించాడన్నారు. ఏడాదైనా ఫ్రీ బస్సు ఇవ్వకపోవడంతో విమర్శల పాలయ్యారు. వైఎస్ జగన్, ప్రజలు, ప్రతిపక్షాల దెబ్బకు చంద్రబాబు ప్రభుత్వం దిగొచ్చింది. ఫ్రీ బస్సులో జిల్లాల సరిహద్దులు దాటడానికి వీల్లేదని సాక్షాత్తూ మంత్రులే చెప్పారు. తీవ్ర వ్యతిరేకత రావడంతో పల్లె వెలుగులో రాష్ట్రమంతా తిరగొచ్చని ప్రకటించారన్నారు. బస్సులను తగ్గించేశారు. చంద్రబాబు దెబ్బకు ఆటోవాళ్లంతా రోడ్డెక్కారు. ఎన్నికల్లో ఊకదంపుడు ప్రసంగం చేసిన చంద్రబాబు, పవన్ను నిలదీశారు. 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు 436 కోట్లు వేశామని చంద్రబాబు చెబుతున్నాడు. భూ ప్రపంచం మీద తనే ఆటో డ్రైవర్లను ఆదుకున్నానని బిల్డప్ ఇచ్చాడన్నారు. చంద్రబాబు స్పీచ్ దెబ్బకు ఆటో డ్రైవర్లకు చెవుల వెంట రక్తం ఒక్కటే తక్కువ అని ఎద్దేవా చేశారు. ఆటో వాళ్ల కోసం యాప్ పెడతా.. కంట్రోల్ రూమ్ పెడతానంటున్నాడు. ఆటో, క్యాబ్, మ్యాక్సి క్యాబ్ డ్రైవర్లకు పండగే పండగ అని చంద్రబాబు చెబుతున్నాడు.చంద్రబాబు తీరు సినిమాలో బ్రహ్మనందం కామెడీ సీన్ ని తలపిస్తోందన్నారు. వాహనమిత్ర పథకం ప్రారంభించింది వైఎస్ జగన్. పాదయాత్రలో వైఎస్ జగన్ ఆటో డ్రైవర్ల కష్టాలు తెలుసుకున్నారు. మచిలీపట్నంలో ఆటో డ్రైవర్ల సమస్యలు స్వయంగా విన్నారు. తమకు ఏడాదికి పది వేలైనా ఇవ్వమని ఆటో డ్రైవర్లు అడిగారు. సొంతంగా ఆటో కొనుక్కుని నడుపుకుంటున్న వారికి 10 వేలు ఇస్తామని ఏలూరు వేదికగా ప్రకటించారు. జగన్ సీఎం అయిన వెంటనే 2 లక్షల 36 వేల మందికి వాహనమిత్ర ఇచ్చారు. ఎన్నికల సంవత్సరం కూడా వైఎస్ జగన్ 2 లక్షల 75 వేల మందికి వాహన మిత్ర ఇచ్చారు. ఇప్పుడు జగన్ కంటే చంద్రబాబు కేవలం 14 వేల మందికి మాత్రమే అదనంగా ఇచ్చారు. చంద్రబాబు మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం చాలా చెప్పాడన్నారు.డ్రైవర్లను ఓనర్లు చేసేస్తామన్నాడు. బ్యాడ్జి కలిగిన ప్రతీ ఆటో, ట్యాక్సి డ్రైవర్లు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఏటా 15 వేలు ఇస్తామని చెప్పారు.

మిగతా 2లో

# భాగ్‌సవారితో ముగిసిన బ్రహ్మోత్సవ వేడుక

## ఏటా మరుసటిరోజు నిర్వహించడం ఆనవాయితీ

2లో



# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

- శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే సాకారం..
- కౌశల్ దీక్షాంత్ సమరోహ్‌లో ప్రధానిమోడీ..
- బీహార్‌లో ప్రారంభించిన సిఎం నితీష్‌కుమార్

2లో



# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా ఉండాల్సిందే

## ప్రత్యమ్నాయ రంగాలపై దృష్టి సారించాలి... చైనాకు విమాన సర్వీసుల ప్రారంభం శుభసూచకం



**న్యూఢిల్లీ,అక్టోబర్ 4 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుణ్యమా అని అనేక అనూహ్య ఘటనలు జరుగుతున్నాయి. ముఖ్యంగా భారత్ అనేక పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ట్రంప్ ఏ రోజు ఎలాంటి ఆంక్షలు తెస్తారో తెలియకుండా ఉంది. మేకిన్ ఇండియా అంటున్న భారత్ ప్రధాని అందుకు తగ్గట్లుగా కార్యాచరణకు దిగాలి. స్వయం సమృద్ధి సాధించేలా ప్రయత్నాలు ప్రారంభించాలి. ముఖ్యంగా యువత ఊనైపుణ్యాలకు పదను పెట్టాలి. ఇకపోతే దాదాపు ఐదేళ్ల తర్వాత అక్టోబర్ 26 నుండి భారత్- చైనాల మధ్య విమాన రాకపోకలపున:ప్రారంభానికి కేంద్రం గ్రీన్ సిగల్ ఇచ్చింది. ఈ విషయాన్ని తాజాగా ఓ సీనియర్ ప్రభుత్వాధికారి వెల్లడించారు. శీతాకాలం ప్రారంభమయ్యే కాలంలో భారత్- చైనాల మధ్య నేరుగా విమాన రాకపోకల్ని అక్టోబర్ 26 నుండి

మిగతా 2లో

# ఆటోలపై జరిమానాల భారం తగ్గిస్తాం..

(మొదటి పేజి (తరువాయి)

అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్ల భవిష్యత్తును మరింత మంచిగా తీర్చిదిద్దేలా పనిచేస్తాం. ఆటో, మాక్సి క్యాబ్, క్యాబ్ డ్రైవర్లందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఆటో డ్రైవర్ సేవలో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. ఎవరికి లంచాలు ఇవ్వకుండా, కార్యాలయాలకు తిరగకుండా అర్హుల అందరి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేశాం. అర్హులు ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా ప్రభుత్వానికి చెప్పండి. అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం."అని సీఎం చెప్పారు.గత పాలకులు రోడ్లను అస్సలు ఏ మాత్రం పట్టించుకోలేదు... ధ్వంసం చేశారు. మేం వచ్చేసరికి రోడ్లన్నీ గుంతలు పడ్డాయి. గత పాలకుల హయాంలో వాహనాల్లో ప్రయాణిస్తే ఒళ్లు హూనం అయ్యేది. ఆటోల రిపేర్లకే ఎక్కువ డబ్బులు ఖర్చు అయ్యేవి. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్ల రిపేర్లపై పెద్ద ఎత్తున ఫోకస్ పెట్టాం. రాష్ట్రంలో 23 వేల కిలోమీటర్ల మేర మరమ్మతులు చేసి గుంతలు లేని రోడ్లను తయారు చేశాం. దీంతో వాహనాలు సాఫీగా సాగుతున్నాయి. రిపేర్లు ఖర్చు తగ్గింది. గతంలో ఆటోలపై పెద్ద ఎత్తున జరిమానాలు విధించేవారు. అనవసరంగా ఉన్న జరిమానాల జీవోలను రద్దు చేస్తాం. చలనా విధానాన్ని సరళీకృతం చేయటంతో పాటు ఆటోలను ఈవీలుగా మారుస్తాం.. దీనికి ప్రభుత్వం సహకరిస్తుంది. ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించవద్దు... ఎక్కడికక్కడ సీసీ కెమెరాలు ఉంటాయి. ప్రజలను ఇబ్బంది పెట్టకండి. మీరు సహకరిస్తే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది." అని ముఖ్యమంత్రి అన్నారు. లిప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు చెప్పండి "ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి. డ్రైవర్లకు పండుగ. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం. 15 నెలల్లో ప్రతీ పేదవాడి జీవితంలో మార్పు తెచ్చే దిశగా మెరుగైన పాలన అందిస్తూ వచ్చాం. కూటమి ప్రభుత్వం సూపర్ 6 అమలు చేస్తుంటే... ప్రధాని మోదీ సూపర్ జీఎస్టీ తెచ్చి ఆర్థిక భారం తగ్గించారు. చెప్పిన పని చెప్పినట్లుగా చేసే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. దేశ చరిత్రలో మరే రాష్ట్రంలో లేని సంక్షేమం సూపర్ 6 ద్వారా ఏపీలోనే అమలు చేస్తున్నాం. స్త్రీశక్తి పథకం ద్వారా కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం చేసే స్వేచ్ఛ ఇచ్చింది. ఆటో డ్రైవర్ కుటుంబంతో కలిసి ఇవాళ వేదిక వరకూ వచ్చాను... వారి కుటుంబం కష్ట సుఖాలను తెలుసుకున్నాను. అన్నా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం పెడుతున్నాం. మధ్యాహ్నం పిల్లలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నాం. దసరా జరుపుకున్నాం... ఓజీ సినిమా చూశాం.. ఇప్పుడు ఆటో డ్రైవర్ల సేవలో ఉన్నాం. ఇలా నిత్యం ఏదోక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమం చేపడుతూనే ఉన్నాం. ఆటోడ్రైవర్ల ఇంట్లో ఆడబిడ్డలు కూడా రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఉచిత బస్సు ప్రయాణం వాడుకోవచ్చు. స్త్రీ శక్తి పథకం బంపర్ హిట్ అయ్యింది. యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలో అందరికీ ఉచిత ఆరోగ్య బీమా కల్పించాం. 25 లక్షల వరకూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందుతాయి. డ్రైవర్ల కోసమే కాదు... ప్రజలందరికీ మంచి జరిగేలా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. మంచి చేస్తోన్న కూటమి ప్రభుత్వం గురించి డ్రైవర్లంతా ప్రజలకు వాస్తవాలు వివరించాలి. మంచి చేస్తున్న ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి. ప్రజలంతా ఆనందంగా ఉండటమే కూటమికి కావాల్సింది." అని సీఎం వివరించారు."దుష్టశక్తులను అంతం చేసినందుకు దసరా, దీపావళి పండుగలు జరుపుకుంటాం. ఈ పండుగలను మనం స్ఫూర్తిగా తీసుకోవాలి. మన సంస్కృతిలో భాగమైన పండుగల్ని ఉత్సాహంతో చేసుకోవాలి. ఆ పండుగల సారాంశాన్ని గ్రహించాలి. రాష్ట్రానికి మళ్లీ దుష్ట శక్తులు రాకుండా జాగ్రత్త పడాలి. ఈ పండుగలు నేర్పించే పాఠాలను అర్థం చేసుకోవాలి. 16 నెలల క్రితం వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయి. పాలన ఎక్కడికక్కడ ఆగిపోయింది. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు నడవనీయలేదు. 16 నెలల క్రితం వరకూ పరదాలు కట్టుకుని, గోతులు తవ్వారు. ప్రజల్ని భయాందోళనలో ఉంచారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. పేదల సంక్షేమంలోనూ డబ్బులు బొక్కేసిన వాళ్లు రాజకీయానికి పనికిరారు. ఇలాంటి దుష్టశక్తులు రాకుండా, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవాలి. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు. గుజరాత్ లో 25ఏళ్లుగా ఉన్న సుస్థిర పాలనను స్ఫూర్తిగా తీసుకోవాలి. కేంద్రంలో 15ఏళ్లుగా ఎన్డీఏ ఉన్నందునే ప్రజల కష్టాలు



తీరాయి. వైకుంఠపాళీ వల్ల రాష్ట్రానికి ఇబ్బందులే అందుకే అలాంటి వారి పాలన మనకు వద్దు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అభివృద్ధి. 16 నెలల కాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టాం. సంపద సృష్టించి పేదలకు పంచుతూ సుపరిపాలన దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గతంలో మాదిరిగా పరదాలు కట్టుకుని రాలేదు... ఆటోలో దర్జాగా వచ్చాం. 2024లో జరిగిన ఎన్నికలు నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు. 94 శాతం స్ట్రైక్ రేట్ వచ్చింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలతో ఈ స్ట్రైక్ రేట్ ఇంకా పెరగాలి." అని ముఖ్యమంత్రి చెప్పారు. సీఎం చంద్రబాబు తన నివాసం నుంచి సభా ప్రాంగణం వరకు ఆటోలో ప్రయాణించారు. సుమారు 14 కిలోమీటర్ల దూరం సీఎం ఆటోలో ప్రయాణించారు. ముఖ్యమంత్రితో పాటు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ వేర్వేరుగా ఆటోల్లో ప్రయాణించి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. ఆటో డ్రైవర్ సేవలో పథకం లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మాధవ్ ఆటోల్లో ప్రయాణించారు. వారి కుటుంబ స్థితిగతులను నేతలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. రోజుకు 10 నుంచి 12 గంటల పాటు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నామని సీఎం అడిగిన ఓ ప్రశ్నకు ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ సమాధానమిచ్చారు. ఆటో ద్వారా ప్రజలను, ప్రయాణికుల్ని గమ్య స్థానాలకు చేరుస్తూ చేస్తున్న సేవ అభినందనీయమని సీఎం బదులిచ్చారు. ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని సీఎం హామీ ఇచ్చారు. తల్లికి వందనం, దీపం-2.0 వంటి పథకాలు అందాయా..., రేషన్ ద్వారా బియ్యం తీసుకుంటున్నారా అని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అలాగే పిల్లలను చక్కగా చదివించుకోవాలని... పిల్లల్లో నాయకత్వ లక్షణాలు పెంచేలా చూడాలని ఆటో డ్రైవర్ అఫ్సర్ ఖాన్ దంపతులకు సీఎం సూచించారు. ఆటోల్లో వెళ్తున్న చంద్రబాబును, ఇతర నేతలను చూసి ప్రజలు సంతోషంతో కేరింతలు కొట్టారు. ప్రజలకు అభివాదం చేసుకుంటూ నేతలు ముందుకు కదిలారు. ప్రకాశం బ్యారేజీ నుంచి కాళేశ్వరరావు మార్కెట్, ఏలూరు లాకులు, ముత్యాలంపాడు గవర్నమెంటు ప్రెస్ మీదుగా సీఎం సహా ఇతర నేతలు ఆటోల్లో ప్రయాణించారు. ఆటోల్లో సభా ప్రాంగణానికి చేరుకోగానే ప్రయాణానికి సంబంధించిన డబ్బులను ఆటో డ్రైవర్లకు చంద్రబాబు, ఇతర నేతలు అందచేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఉమ, రవాణ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు .. అమిత్‌షా

(మొదటి పేజి (తరువాయి)

ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక



వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ అత్యున్నత శిఖరాలకు చేరుకుంటుందని తెలిపారు.

# ఆత్మనిర్భర భారత్‌కు ఐటిఐలు కీలకం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 4 :** ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు (ఐటీఐ) ఆత్మనిర్భర్ భారత్‌కు కీలకమైన వర్క్‌షాప్‌లు అని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఐటీఐలు పారిశ్రామిక విద్యా సంస్థలు మాత్రమే కాదు, ఆత్మనిర్భర్ భారత్‌కు వర్క్‌షాప్‌లు అని ఆయన చెప్పారు. యువత సాధికారతకు మెగా ప్రోగ్రామ్‌గా ఈ ఈవెంట్‌ను ప్రధాని వర్ణించారు. 'శ్రమేవ జయతే, శ్రమేవ పూజ్యతే' అని ఉటంకిస్తూ, స్కిల్డ్ వ్యక్తులను గౌరవించాలని ప్రధాని సూచించారు. ఈ సందర్భంగా రూ. 62,000 కోట్లకు పైగా విలువైన యువత- కేంద్రీకృత కార్యక్రమాలను ప్రధాని శనివారం ఢిల్లీలో ప్రారంభించారు.ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగిన కౌశల్ దీక్షాంత్ సమారోహ్‌లో ప్రధాని మాట్లాడారు. యువతలో స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ నైపుణ్యాల్ని పెంచేందుకు ప్రధాన మంత్రి సేతు పథకాన్ని రూ. 60,000 కోట్లతో ప్రవేశపెట్టారు. దేశంలో 2014 వరకు 10,000 ఐటీఐలు ఉండగా, గత దశాబ్దంలో 5,000 కొత్తగా ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేశారని, ఈ 11 సంవత్సరాల్లో 1.5 కోట్ల మంది యువకులకు స్థానిక భాషల్లో స్కిల్స్ శిక్షణ ఇచ్చారని ప్రధాని తెలిపారు. అటు, బిహార్‌లోనూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్ కుమార్ యువత సాధికారతను ప్రతిష్టాత్మకంగా నిర్వర్తిస్తున్నారు. నిశ్చయ్ స్వయం సహాయతా భత్తా యోజనాను ఆధునీకరించి, ప్రతి ఏటా 5 లక్షల మంది గ్రాడ్యుయేట్లకు రూ. 1,000 నెలవారీ స్కాలర్ షిప్, రెండు సంవత్సరాలు అందిస్తున్నారు. ఈ క్రమంలో యువతకు ఫ్రీ స్కిల్ ట్రైనింగ్ అందిస్తున్నారు. అంతేకాదు, బిహార్ స్టూడెంట్ క్రెడిట్ కార్డ్ స్కీమ్‌ను రీడిజైన్ చేసి, యువతకు రూ. 4 లక్షల వరకు ఇంటరెస్ట్ ఫ్రీ లోన్‌లు ఇస్తున్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా 3.92 లక్షల మంది విద్యార్థులు రూ. 7,880 కోట్ల లోన్‌లు పొందారు. గత రెండేళ్లలో బిహార్ ప్రభుత్వం 50 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. యువత సామర్థ్యాన్ని మరింత పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తోందన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలన తో పోలిస్తే నితీశ్ ప్రభుత్వం బిహార్ విద్యా బడ్జెట్‌ను అనేక రెట్లు పెంచిందన్నారు. అందువల్లే నేడు బిహార్‌లోని మారుమూల గ్రామాల్లో కూడా పాఠశాలలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 19 జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలను ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 'స్టూడెంట్ క్రెడిట్ కార్డ్' ద్వారా పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించడానికి మద్దతిస్తోందన్నారు. దేశంలోనే బిహార్‌లో అత్యధిక యువ జనాభా ఉందని.. బిహార్ యువత సామర్థ్యం పెరిగినప్పుడు సహజంగానే దేశ బలం కూడా పెరుగుతుందని ప్రధాని మోదీ అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో ఏళ్లు యువత ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారని.. దాంతో దేశంలో అభివృద్ధి కుంటుపడిందని మోదీ మండిపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశం వేగంగా అభివృద్ధి



చెందుతుందన్నారు. ప్రస్తుతం భారత్ మూడో ఆర్థికశక్తిగా రూపుదిద్దు కునేందుకు సిద్ధమవుతోందన్నారు. బిహార్‌లో విద్యార్థుల కోసం పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో పీఎం-సేతు పథకాన్ని ప్రారంభించారు. ఇది విద్యార్థుల విద్యా, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు.

# ట్రంప్ చర్యలతో అప్రమత్తంగా వుండాలి

(మొదటి పేజి (తరువాయి)

పున:ప్రారంభించడానికి అంగీకరించినట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. మరోవైపు అక్టోబర్ 26 నుండి కోల్‌కతా- గ్వాంగ్‌జౌ రోజువారీ సేవలను ప్రారంభించనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ తెలిపింది. ఇరు దేశాల మధ్య నియంత్రణ ఆమోదాలు అమల్లోకి వచ్చిన తర్వాత న్యూఢిల్లీ నుండి చైనాకు రోజువారీ విమాన సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఇండిగో తెలిపింది. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్, సిచువాన్ ఎయిర్‌లైన్స్‌లు కార్గో విమానాలకు అనుమతి కోరాయి. భారతీయ విమానయాన సంస్థలు ఇరు దేశాల మధ్య సేవల్ని కొనసాగించడానికి ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయి. ప్రస్తుత ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం ఆరు గమ్యస్థానాలకు చేరుకోవడానికి వీలుకల్పిస్తుంది. అయితే వారంలో 42 విమానాల కంటే ఎక్కువ నడపకూడదని ఒప్పందంలో ఉంది. చైనా విమానాలు ప్రతివారం 42 విమానాలను నడుపుతున్నాయి. వాటిలో ఎయిర్ చైనా (బీజింగ్- ముంబై) వారానికి నాలుగుసార్లు, బీజింగ్ -ఢిల్లీకి ఐదుసార్లు సార్లు ప్రయాణీకుల రాకపోకల్ని కొనసాగిస్తున్నాయి. చైనా సదరన్ ఎయిర్‌లైన్స్ ఢిల్లీ-గ్వాంగ్‌జౌకు రోజుకు రెండుసార్లు సర్వీసుల్ని కొనసాగిస్తుంది. చైనా ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్ వారానికి ఎనిమిది, వాటిలో రోజువారీ ఢిల్లీ- షాంఘై విమానాలను నడుపుతుంది. షాన్డాంగ్ ఎయిర్‌లైన్స్ కున్మింగ్ నుండి ఢిల్లీకి వారానికి నాలుగుసార్లు విమానాలను నడుపుతుంది. రువాండాకు చెందిన రువాండ్ ఎయిర్‌లైన్స్ కూడా వారానికి మూడుసార్లు గ్వాంగ్జౌ- ముంబైల మధ్య విమాన సర్వీసుల్ని కొనసాగిస్తుంది. భారతీయ విమానయాన సంస్థల్లో ఒకటైన ఎయిర్ ఇండియా న్యూఢిల్లీ నుండి వారానికి ఐదుసార్లు షాంఘైకి విమానాలను నడుపుతుంది. ఇండిగో కూడా చెంగ్డు- ఢిల్లీ, గ్వాంగ్జౌ- కోల్‌కతాల మధ్య రోజువారీ విమానలను నడిపింది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల, కార్గో విమానాల కోసం ఐదు చైనా ఎయిర్‌లైన్స్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ)ని సంప్రదించాయి. కాగా, విమానాల రాకపోకలు పున:ప్రారంభించడానికి ఇక ఆలస్యం చేయకూడదని భారత్- చైనా నేతలు కోరుకుంటున్నారని ప్రభుత్వాధికారి పేర్కొన్నారు. ఇక ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం చేసుకోవడానికి, ప్రభుత్వ వ్యూహంలో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి రెండు దేశాలు సాంకేతికస్థాయి చర్చలు జరుపుతున్నాయని, ఇందులో విమాన సేవా ఒప్పందం కూడా ఉందని భారత విదేశాంగశాఖ గురువారం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఇండిగోతోపాటు, ఎయిర్ ఇండియా కూడా ఈ ఏడాది చివరి నుంచి షాంఘైకి విమాన సర్వీసులను ప్రారంభించాలని



యోచిస్తోంది. ఇక ఆకాశ విమానయాన సంస్థ కూడా అదే ఆలోచనలో ఉంది. చైనా నుంచి భారత్‌కు చేరే ప్రయాణీకుల కోసం చైనా కూడా షాంఘై -ఢిల్లీ (వారానికి ఐదు విమానాలు) విమాన సర్వీసులను ప్రారంభించింది. వీటికి డిజిసిఎ అనుమతినిచ్చింది. ప్రయాణీకుల విభాగంలో ఎయిర్ చైనా, షాన్డాంగ్‌లు దరఖాస్తు చేసుకున్నాయి. వీటితోపాటు ఇతర విమానయాన సంస్థలు కూడా దరఖాస్తు చేసుకున్నాయి.

# సూపర్ సిక్స్ .. సూపర్ మోసం

(మొదటి పేజి (తరువాయి)

డ్రైవర్లను ఓనర్లు చేసేస్తామన్నాడు. బ్యాడ్జి కలిగిన ప్రతీ ఆటో, ట్యాక్సి డ్రైవర్లు, హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఏటా 15 వేలు ఇస్తామని చెప్పారు. మీరు చెప్పినట్లు ప్రతి డ్రైవర్కి రూ.15 వేలు ఇచ్చారా?. ఏ ఒక్క ఆటో డ్రైవర్కైనా 4 లక్షల రుణం ఇప్పించారా? ఆటో డ్రైవర్లకు బీమా ఇప్పించారా? ఆటో డ్రైవర్లకు బీమా కల్పించారా?. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు.. చేశారా?. చలాన్లు ఉంటే డబ్బులు వేయరా?. 15 వేలు ఇవ్వడానికి సవాలక్ష ఆంక్షలు పెడతారా?. 13 లక్షల మంది లైసెన్స్ ఉన్న ఆటో డ్రైవర్లు ఉన్నారని లోకేష్ యువగళంలో చెప్పారు. ఈ రెండేళ్లలో లైసెన్సులున్న వాళ్లు పెరగరా?బ్యాడ్జి కలిగిన ప్రతీ ఒక్కరికీ ఇస్తామన్నారు.. ఇచ్చారా?. ఈ రోజు మోసం.. దగా చేసి పండుగ చేసుకోమంటున్నారు. వైఎస్ జగన్ ఒక్క షరతు కూడా పెట్టకుండా వాహనమిత్ర ఇచ్చారు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాటను జగన్ నిలబెట్టుకున్నారు, కానీ చంద్రబాబు, పవన్, లోకేష్ మీ మ్యానిఫెస్టోలో ఏం చెప్పారు?. ఇప్పుడు ఏం చేశారు?. ఈ రోజు జరిగింది ఆటో డ్రైవర్ల సేవ కాదు.. దగా. మీ మామ ఎన్టీఆర్కు ఏం చేశారో.. ఆటో డ్రైవర్లకు కూడా అదే చేశారు. ఒక సంవత్సరం ఎగ్గొట్టి.. ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు.రోడ్లన్నీ వేసేశామంటున్న చంద్రబాబుకు ఇదే నా సవాల్. ఆటో ఎక్కి రండి.. బందరు వస్తారా..? అవనిగడ్డ వస్తారా?. కైకలూరు వస్తారా?. గుడివాడ వస్తారా?. ఆటోలో రండి గోతులున్న రోడ్లు మీకు చూపిస్తాం. ఆటోలో ప్రయాణించిన మీరు బందరు ఆసుపత్రిలో చేరడం ఖాయం. లోకేష్ సిగ్గు లేకుండా మహిళా ఆటోడ్రైవర్లతో బూతులు మాట్లాడుతున్నాడు. ఈ రోజు ఆటో డ్రైవర్లందరినీ వంచన చేశారు" అంటూ పేర్ని నాని దుయ్యబట్టారు.

# ముగిసిన బ్రహ్మోత్సవ వేడుక



**తిరుమల,అక్టోబర్ 4 :** శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తిరుమలలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా పూర్తయ్యాయి. ఈ క్రమంలో నిర్వహించే అనేకానేక ఉత్సవాలలో ఒకటైన భాగ్ సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన మరుసటిరోజు 'భాగ్‌సవారి' ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. పురాణ ప్రాశస్త్యం నేపథ్యంలో స్వామివారి భక్తాగ్రేసరుడైన శ్రీఅనంతాళ్వారుల భక్తిని పరీక్షించడానికి శ్రీదేవి సమేతంగా స్వామివారు అనంతాళ్వారు పూదోటకు మానవ రూపంలో విచ్చేస్తారు. తన పూదోటలో పూలు కోస్తున్న అమ్మవారిని అనంతాళ్వారువారు అశ్వత్త వృక్షానికి బంధిస్తాడు. అయితే స్వామివారిని పట్టుకోబోగా అప్రదక్షణ దిశలో పారిపోయి ఆలయంలో ప్రేవేశించి మాయమైపోతారు. అనంతరం అనంతాళ్వారులు తన భక్తిని పరీక్షించడానికి విచ్చేసినది సాక్షాత్తు స్వామివారేనని విషయం గ్రహించి పశ్చాత్తాపపడుతాడు. వెంటనే అమ్మవారిని బంధీనుండి విముక్తురాలుని చేసి, పూల బుట్టలో కూర్చోబెట్టి స్వయంగా స్వామివారి చెంతకు చేరవేస్తాడు. తన భక్తునియొక్క భక్తికి మెచ్చి స్వామివారు అతని కోరిక మేరకు బ్రహ్మోత్సవాల మరునాడు తాను అనంతాళ్వారుల తోటలోనికి అప్రదక్షణంగా విచ్చేసి తిరిగి ఆలయంలోనికి ప్రవేశిస్తానని అభయ మిచ్చాడు. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ 'భాగ్‌సవారి' ఉత్సవం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. స్వామివారు సాయంత్రం 4 గంటలకు వైభవోత్సవ మండపం నుండి బయలుదేరి అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి అక్కడ ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఇతర ఆలయ అధికారులు, శ్రీవారి భక్తులు పాల్గొన్నారు.

# గాజాలో శాంతిప్రక్రియకు ముందడుగు



**న్యూఢిల్లీ,అక్టోబర్ 4 :** ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు. గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపన కు కీలక ముందడుగు అన్నారు. శాశ్వత, న్యాయమైన శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు భారత్ ఎప్పుడూ గట్టిగా మద్దతు ఇస్తుందన్నారు. గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ చేసి ప్రతిపాదనలు తొలుత ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్ తన అంగీకారం తెలపకపోవడంపై ట్రంప్ సీరియస్ అయ్యారు. అదివారం ఆరు గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) ఒప్పందం కుదుర్చుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హమాస్‌ను హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన హమాస్.. బందీల విడుదలకు అంగీకరించింది. అయితే, ప్రతిపాదనలోని కొన్న విషయాలపై ఇంకా చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. హమాస్ ప్రకటన నేపథ్యంలో గాజాపై దాడులు చేయొద్దంటూ ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు.

# అభిమానికి మంత్రి లోకేష్ షాక్



**విజయవాడ,అక్టోబర్ 4 :** తమ పెళ్లికి రావాలని ఓ మహిళా అభిమాని పంపిన ఆహ్వానాన్ని మంత్రి లోకేష్ మన్నించారు .. గతంలో చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా 2023 ఆగస్టు 20వ తేదీన యువనేత నారా లోకేష్ విజయవాడలో పాదయాత్ర నిర్వహించారు? విజయవాడ మొగల్రాజపురానికి చెందిన భవానీ అనే యువతి ఆనాటి పాదయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు.. యువగళం యాత్ర ద్వారా లోకేష్ అభిమానిగా మారిన భవ్య.. తన పెళ్లికి విచ్చేసి ఆశీర్వదించాలంటూ ఇటీవల మంత్రి నారా లోకేష్ కు ఆహ్వానపత్రిక పంపించారు. శనివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టు సమీపంలోని ఓ కళ్యాణ మండపంలో భవ్య వివాహం జరగనుంది. బిజీ షెడ్యూలు ఉన్నప్పటికీ మంత్రి లోకేష్ శనివారం మధ్యాహ్నం మొగల్రాజపురంలోని తన అభిమాని భవ్య ఇంటికి వెళ్లి ఆమెకు ఆశీర్వచనాలు అందజేశారు. అకస్మాత్తుగా అభిమాన నేత లోకేష్ తమ ఇంటికి రావడంతో భవ్యతోపాటు ఆమె తల్లిదండ్రులు నాగుమోతు రాజా, లక్ష్మి ఆనందంతో పొంగిపోయారు. యువనేత లోకేష్ ను చూసి వారి ఉద్వేగానికి గురయ్యారు.

# అన్నివర్గాల అభివృద్ధి సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యం

టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్..
పామిడిలో ఆటోడ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం ..

**పామిడి, అక్టోబర్ 4:**
రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తూ అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనందించి వారి అభ్యున్నతికి పాటుపడుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. అధికారులు కూటమి పార్టీల శ్రేణులు ఆటోడ్రైవర్ల శనివారం ఆటోడ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మండలంలోని ఆటోడ్రైవర్లకు మంజూరైన రూ.36.60 లక్షల చెక్కును ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు ముందుకేసి డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటోడ్రైవర్ల సేవలో పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం అరకొరగా రూ.10 వేలను జమ చేసినప్పటికీ తదనంతరం వివిధ పన్నుల రూపంలో ముక్కుపిండి లాగేసుకుని చివరి ఏడాదిలో వాహనమిత్ర ఊసే లేకుండా చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఉచిత ఆర్టీసీ ప్రయాణాలతో మాకు సర్వీసులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆటోడ్రైవర్లు విన్నవించటంతో ఆదుకుంటామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 15 రోజుల వ్యవధిలోనే ఆటోడ్రైవర్ల సేవలో పథకంతో వారికి ఆర్థికంగా లబ్ధిని చేకురుస్తుండటం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోందన్నారు. అంతకుముందు ఎన్టీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం ఆటోడ్రైవర్లు తమ తమ ఆటోలతో ర్యాలీ చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, డిప్యూటీ ఎంపిడిఓ అశ్వర్థమనాయుడు, టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకరచౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, బొమ్మా మోహన్, సురేష్ రెడ్డి, గౌసుపీర, మహమ్మద్ రఫీ, ఓబుళాపురం వేంకటేష్, పల్లె శ్రీనివాసులు, నిరంజన్, వడ్డే సుదర్శన్, హమాలీ గోపాల, వంకరాజుకాల్వ లక్ష్మీనారాయణ, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆటోడ్రైవర్లకు మంజూరైన రూ.36.60 లక్షల చెక్కును ఆవిష్కరిస్తున్న గుమ్మనూరు ఈశ్వర్.
ఎన్టీఆర్ విగ్రహం ముందు ఆటోడ్రైవర్లతో గుమ్మనూరు ఈశ్వర్


గుమ్మనూరు ఈశ్వర్‌కు స్వాగతం పలుకుతున్న ఎంపిడిఓ తేజోష్ణ


మ్యాజిక్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

*గ్రామీణ ఉపాధిహామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్ ..*

**పామిడి అక్టోబర్ 4:**
జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న మ్యాజిక్ డ్రైన్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ త్వరతగతిన పూర్తి చేయించాల్సిన అవసరం ఎంతైనావుందని మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్ పాల్గొన్నారు. గ్రామపంచాయతీ పరిదిలోని నాయీబ్రాహ్మహణ కాలనీలో రూ.61.640 వ్యయంతో చేపడుతున్న మ్యాజిక్ డ్రైన్ పనులను మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్ పరిశీలించారు. మ్యాజిక్ డ్రైన్ పనులను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ తేజోష్ణ, ఏపీఓ ఆదినారాయణమ్మ, ఈసీ, టెక్నీకల్, ఫీల్డు అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## 25లోగా రైతులు పంట వేసినా వేయకపోయినా నమోదు చేసుకోండి

ఏవో మహబూబ్ బాషా..

**యాడికి, అక్టోబర్ 4 :**

రైతులు ఖరీఫ్ సీజన్లో వేసిన పంటల యొక్క పంట నమోదు కొరకు ప్రభుత్వం ఈనెల 25వ తేదీ వరకు అవకాశం ఇచ్చిందని, ఈ సంవత్సరం నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సర్వే నెంబర్ను పంటవేసిన వేయకపోయినా ఆన్లైన్లోకి తీసుకురావడం కోసం కొత్తగా అప్లికేషన్ను రూపొందించిందని ఏవో మహబూబ్ బాషా అన్నారు. రైతులందరూ పంట వేసి ఉంటే పంట వివరాలను సమీప రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారులు సంప్రదించి పంట నమోదు చేసుకోవాలన్నారు. . ఒకవేళ మీరు ఏ పంట వేసి ఉండకపోతే బీడు భూములైన గ్రామ వ్యవసాయ అధికారికి తెలియజేసి నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఇప్పటివరకు యాడికి మండలంలో ఉన్న 26,815 సర్వే నెంబర్లకు గాను ఇప్పటివరకు 20వేల సర్వే నెంబర్లు ఆన్లైన్లో నమోదు చేయడం జరిగినది, ఎవరైనా రైతులు తమకు ఈ వివరాలు తెలియకపోతే వెంటనే సమీప గ్రామ వ్యవసాయ అధికారులు సంప్రదించగలరు అని వ్యవసాయ శాఖ అధికారి మహబూబ్ బాషా తెలిపారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌పై చేనేతలకు అవగాహన

**చేనేత మౌళి శాఖ ఏడి.వరప్రసాద్..**

**యాడికి, అక్టోబర్ 4 :**
యాడికి మండల కేంద్రంలోని హాస్పటల్ కాలనీలో చేనేత కార్మికులతో చేనేత మౌళి శాఖ ఏడి వరప్రసాద్ సమావేశం నిర్వహించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, జీఎస్టీపై చేనేతలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి చేనేత మౌళి శాఖ ఏడి వరప్రసాద్. డి ఓ.ఎస్ బసవరాజు. ఏ డి ఓ లు మురళి మనోహర్. శ్రీనివాసులు. హరి ప్రసాద్ రెడ్డితో పాటు చేనేత నాయకులు నీలూరు లక్ష్మయ్య. నారాయణస్వామి. చేనేత కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి వరప్రసాద్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పట్టు వస్త్రాలపై కొన్ని వస్తువులపై 12 శాతం నుండి ఐదు శాతానికి తగ్గించడం జరిగిందని. కొన్ని దుస్సువులపై యధావిదగంగా కొనసాగించారు. కొన్ని దుస్తువులపై జీఎస్టీ పెరిగిరాయి అయితే ఎక్కువ శాతం చేనేతలకు లాభం చేకూర్చే లాగా ఉండదని వారు వివరించారు. అనంతపురం జిల్లాలో చేనేతల కార్మికులు దాదాపు 5. వేల 621 మంది సర్వే చేసి పంపియగా అందులో తాడపత్రి నియోజకవర్గం నుండి దాదాపు 3,000 మంది పైగా ఉన్నారని తెలిపారు. నివేదికలు పంపాం..నిక్కచ్చిగా అమలు చేస్తాం అన్నారు. జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ చివరిస్తూ చేనేత విద్యుత్తు రాయితీపై జిల్లాలోని చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకానికి సంబంధించి చేనేత జౌళిశాఖ కమిషనరు నివేదిక పంపినట్లు, ఆదేశాలు రాగానే నిక్కచ్చిగా అమలు చేస్తామని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేనేతలకు రెండు వందల యూనిట్ విద్యుత్ ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారని వాటిపై సర్వే చేయూత జిల్లా వ్యాప్తంగా 5,621 మంది చేనేత కార్మికులు 200 యూనిట్లు. 91 మరమగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు పథకానికి అర్హులుగా గుర్తించి నివేదిక పంపినట్లు ఏడీ వివరించారు, తమ నుంచి చేనేత జౌళి శాఖ కమిషనరు, కమిషనర్ కార్యాలయం నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు. పంపినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడిన తక్షణం తాము గుర్తించిన చేనేతలందరికీ ఉచిత విద్యుత్తు పథకం వర్తింప చేస్తామని ఏడీ వరప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత మౌళి శాఖ ఏడి వరప్రసాద్. డివో బసవరాజు. ఏడిఓ లు మురళి మనోహర్. శ్రీనివాసులు. హరి ప్రసాద్ రెడ్డి తోపాటు చేనేత నాయకులు నీలూరు లక్ష్మయ్య. నారాయణస్వామి తోపాటు చేనేత కార్మికులు పాల్గొన్నారు.


చేనేత వస్త్రాలపై జీఎస్టీ తగ్గింపుపై కార్మికులకు వివరిస్తున్న చేనేత మౌళి శాఖ ఏడి.వరప్రసాద్


చేనేత వస్త్రాలపై జీఎస్టీ తగ్గింపు పై కార్మికులకు వివరిస్తున్న చేనేత మౌళి శాఖ ఏడి.వరప్రసాద్


కేశ దర్శనం చేసుకుంటున్న భక్తులు

## ముగిసిన మాబుసుబహాని ఉరుసు ఉత్సవాలు

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 4:**
నగరంలోని శ్రీనివాస్ నగర్ విశాల్ మార్ట్ దగ్గరలోని " షాహే గౌసే ఆజం ఆసార్" కమిటీ ఆధ్వర్యంలో మాబూసుబహాని (దస్తగిరి స్వామి) గ్యార్మీ ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు దస్తగిరి స్వామి పవిత్ర కేశాన్ని ప్రజల సందర్శనార్థమై ఉంచారు. ముఖ్య అతిథులుగా సయ్యద్ షా వజ్యూద్దిన్ ఖాదిరి ఆధ్వర్యంలో గుసుల్ మరియు ప్రత్యేక దువా కార్యక్రమం మరియు తెహ్ రీక్ ఫైజానే ఉమర్ ఫారుక్ అధ్యక్షులు అయినటువంటి హజరత్ హసన్ రజా చే ప్రత్యేక దువా కార్యక్రమం జరిగింది ఇందులో వేలాదిమంది పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో షాహె గౌసే ఆజం కమిటీ అధ్యక్షులు షబ్బీర్ అహ్మద్ సెక్రెటరీ %ూ%. నవీద్ ఖాన్ ట్రెజరర్ అబ్దుల్ సమీ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


రాయల చెరువులో స్వామివారి గంధం ఊరేగిస్తున్న దృశ్యం


పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

## దస్తగిరి కట్ట వద్ద ప్రార్ధనలు

**పెద్దపప్పూరు, అక్టోబర్ 4 :**
పెద్దపప్పూరులో వెలసిన దస్తగిరి కట్టను ప్రత్యేకంగా పూలలో అలంకరించి స్వామివారిని పురవీధుల గుండా ఊరేగించారు. కుల మతాలకు అతీతంగా స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. భక్తులు స్వామిని ప్రత్యేక సదివింపులు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పెద్దపప్పూరు మండల కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ నాయకుడు టి.ఆదినారాయణ, సిపిఐ మండల కార్యదర్శి పురుషోత్తం షామీర్ బాష, ఖలీల్ , జిలాన్ బాష తదితరులు పాల్గొన్నారు.


కోన ఉప్పలపాడులో ఉపాధి పనులను పరిశీలిస్తున్న తాడిపత్రి కస్టర్ సహాయ సంచాలకులు పుల్లారెడ్డి

## కోనప్పలపాడులో మ్యాజిక్ డ్రైన్

**యాడికి, అక్టోబర్ 4 :**
యాడికి మండల పరిధిలోని కోనుప్పలపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా శనివారం ఇంచార్జ్ ఎంపీడీవో శశికళ ఆధ్వర్యంలో మ్యాజిక్ డ్రైన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాడిపత్రి క్లస్టర్ సహాయ సంచాలకులు పుల్లారెడ్డి కార్యక్రమాన్ని తనిఖీ చేశారు .ఈ పని వల్ల కాలనీలో మురుగునీరు రహదారి పైకి వచ్చి ప్రజలకు అనారోగ్యం కలగకుండా ఈ డ్రైన్ లో ఇంకిపోవడం జరుగుతుందని , ఈ పని వల్ల శానిటేషన్ కూడా చాలా బాగుంటుందని ఏపీ డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్న మద్దిలేటి సిబ్బంది బాబా ఫక్రుద్దీన్ , కార్యదర్శి అరుణ్ నాయకులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


కోన ఉప్పలపాడులో ఉపాధి పనులను పరిశీలిస్తున్న తాడిపత్రి కస్టర్ సహాయ సంచాలకులు పుల్లారెడ్డి

# పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో గ్యార్మీ

**స్వామివారి గంధం ఊరేగింపు..**
**దస్తగిరి కట్ట వద్ద అన్నదాన కార్యక్రమాలు ..**

**యాడికి, అక్టోబర్ 4 :**
యాడికి, పెద్దపేట, వేమలపాడు.తదితర గ్రామాలలోని మహబూబ్ సుభాహాన్ని (దస్తగిరి) జండా కట్టల వద్ద భక్తిశ్రద్ధలతో ఘనంగా గ్యార్మీ పండుగలు పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యాడికి గ్రామంలో జామియా మసీద్ సమీపంలో ఉన్న జండా కట్ట వద్ద అలాగే లాలాల వీధి వద్ద ఉన్న జండా కట్ట వద్ద చెన్నకేశవ స్వామి కాలనీ లో జండా కట్ట వద్ద పెద్ద పేట గ్రామం లోని జండా కట్ట వద్ద శనివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్యార్మీ నెల ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. యాడికిలోని లాలాల వీధి సమీపంలో ఉన్న జండా కట్ట, జాబియా మసీదు సమీపంలో ఉన్న జెండా కట్ట వద్ద. చెన్నకేశవ స్వామి కాలనీ లోని జెండా కట్ట వద్ద .వేములపాడు గ్రామంలోని జెండా కట్ట వద్ద పెద్ద పేట గ్రామంలోని జండా కట్ట వద్ద తదితర జండా కట్టల వద్ద భక్తిశ్రద్ధలతో జెండా నిషానీయులు గంధం ఊరేగించి స్వామివారి సమర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మాబు సుబహాని దస్తగిరి స్వాముల వారి పూలషేరా. జెండాలు మేళ తాళాలతో ఘనంగా ఊరేగింపు జరిపారు. ఈ సంవత్సరం పంటలు బాగా పండాలని అల్లాని వేడుకున్నారు. అలాగే గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి, స్వామివారి దీపాలను దర్శించుకుని తమ తమ మొక్కుబడులను భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం స్వామివారి పవిత్ర మలీదా ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని దస్తగిరి స్వాములవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.


యాడికిలోని జెండా కట్టను విద్యుత్ దీపాలతో అలంకరించిన దృశ్యం.


పెద్దపేటలో గ్యార్మీ పండుగను పురస్కరించుకొని పీర్లు ఊరేగిస్తున్న దృశ్యం.



వేములపాడులో గ్యార్మీ పండుగ సందర్భంగా స్వామివారి జెండా గంధం ఊరేగిస్తున్న దృశ్యం.
అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## భక్తిశ్రద్ధలతో గ్యార్మీ వేడుకలు

**యాడికి, అక్టోబర్ 4 :**
యాడికి మండల పరిధిలోని రాయలచెరువు గ్రామం ముస్లిం భక్తుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక మహబూబ్ సుభహాని జండా కట్ట వద్ద ముస్లిం సోదరులు గ్యార్మి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి గంధమును ప్రత్యేక వాహనంలో ఉంచి జెండాలతో ఊరేగింపుగా వెళ్లారు. పలు ఆధ్యాత్మిక వచనాలు వల్లిస్తూ అల్లాను స్తుతిస్తూ ఈ ఊరేగింపు జరిగింది. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

## గుండెపోటుతో వ్యాపారవేత్త మృతి

**యాడికి, అక్టోబర్ 4 :**
యాడికి మండలం రాయల చెరువు గ్రామం చందన రైల్వే గేటు సమీపంలో వ్యాపారవేత్త స్వాతి సూర్యప్రకాష్ గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఓ యజమాని వద్ద గుమస్తాగా పనిచేస్తూ అంచలంచెలుగా అభివృద్ధి చెంది , పలువురికి ఉపాధి కల్పిస్తూ , ప్రజలలో సౌమ్యుడిగా పేరొంది , ఒకవైపు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ , మరోవైపు భక్తి తత్పరతను చాటుతూ , వినాయక ఆలయంలో అర్చకత్వం వహిస్తూ , ప్రతి ఒక్కరికి తలలో నాలుకలా వ్యవహరించేవారు . ఆయన మృతి పట్ల ప్రముఖ పారిశ్రామికవేత్తలు , వ్యాపారస్తులు , శ్రామికులు , బడుగు బలహీన వర్గాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయన ఆత్మ శాంతించాలని , కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.


ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా నగరంలో ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



విలేకరులకు నిత్యావసర కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# విలేకరులకు దసరా కానుకలు పంపిణీ

**గుడిబండ, అక్టోబర్ 4:**
మండలంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం దాతలు దసరా పండుగ పురస్కరించుకొని దసరా కానుకలను ఉచితంగా పంపిణి చేశారు. ఈనాడు పత్రిక రిపోర్టర్, మండల పాత్రికేయుల యూనియన్ అధ్యక్షుడు ఎ షబ్బీర్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ సన్నలింగప్ప, తెదేపా మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్రీరామప్ప దాతల సహకారంతో మండలంలోని పత్రికా విలేకరులకు బియ్యం, బ్యాళ్ళు, బెల్లం, గోధుమ పిండి, మంచి నూనె తదితర నిత్యావసర కిట్లను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ దసరా పండుగ పురస్కరించుకొని తమ వంతు సహాయంగా చిన్న కానుకలు అందించమని ఈ చిన్న కానులకు స్వీకరించినందుకు మీకు ప్రత్యేక ధన్యవాదములన్నారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పండుగ పూట మమ్ములను గుర్తించి మాకూ నిత్యావసరాలను ఉచితంగా పంపిణి చేసినందుకు దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈనాడు పాత్రికేయుడు ఎ షబ్బీర్, ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు సన్నలింగప్ప తెదేపా మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్రీరామప్ప పాత్రికేయులు నాగరాజు, రంగనాథ్, శ్రీధర్, ఎస్ హెచ్ రాయుడు,రాజకుమార్, తిప్పేస్వామి, రంగాధమప్ప, అంజన్ రాయుడు, స్వీపర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ సరస్వతి

# పోషకాహార విలువలపై ప్రజలకు అవగాహన

**బత్తలపల్లి, అక్టోబర్ 3 :**
పోషకాహార విలువలపై ప్రజలకు అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించాలని సిడిపిఓ సరస్వతి అన్నారు. శనివారం మండలంలోని మాలవంతం గ్రామంలో ఒకటవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎర్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ సరస్వతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చౌకగా లభ్యమయ్యే ఆకుకూరలతో తయారయ్యే వంటకాలను తయారు చేసుకొని ఆహారంలో వాడుకోవాలన్నారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉంటే పిల్లలు ఆరోగ్య వంతులుగా జన్మిస్తారన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన శిశువు తయారవుతుందన్నారు. చిరు ధాన్యాలైన సజ్జలు, రాగులు, జొన్నలతో తయారైన వంటకాల గురించి గర్భవతులకు వివరించారు. పర్యావరణ పరిరక్షణ గురించి వివరించారు.అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# త్వరలో పదవికి రాజీనామా

**వైస్ ఎంపీపీ డి.ఎల్.నాగరాజు..**




**రోళ్ల, అక్టోబర్ 4:**
మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుల పదవికి త్వరలోనే రాజీనామా చేయనున్నట్లు డి. ఎల్. నాగరాజు తెలిపారు. 2021 సెప్టెంబర్ 24న వైస్ ఎంపీపీగా డి. ఎల్. నాగరాజు ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. నాలుగు సంవత్సరాలుగా వైస్ ఎంపీపీగా కొనసాగిన అయన వ్యక్తి గత కారణాల వల్ల రోళ్ల మండల వైస్ ఎంపీపీ పదవికి త్వరలో రాజీనామా చేస్తున్నాట్లు ప్రకటించారు. ఎంపీపీ, వైస్ ఎంపీపీల మీద అవిశ్వాస తీర్మానం చేపట్టి కొత్త పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని 9 మంది ఎంపీటీసీ లు గత వారం రోజులుగా పట్టుబడుతున్నా విషయం తెలిసిందే. అధిష్టానం నిర్ణయం కోసం ఎంపీటీసీ లు వేచి చూస్తున్నారు. ఈక్రమంలో తానే స్వచ్ఛందంగా తన వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేస్తున్నాని ప్రకటించడం పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

**ఎంపీడీవో శ్రీనివాసులు..**

**నల్లమాడ, అక్టోబర్ 4:**
ప్రభుత్వ ఉద్యోగులు ఏ శాఖలో పనిచేస్తున్నా సమయపాలన పాటించాలని నల్లమాడ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని గోపేపల్లి సచివాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలు ఏవైనా సమస్యలపై కార్యాలయానికి వస్తే వెంటనే ఆ సమస్య పరిష్కరించే దిశగా పనిచేయాలన్నారు. సచివాలయంలో ప్రజలకు అందజేస్తున్న సేవల గురించి అవగాహన కల్పించాలన్నారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజన సౌకర్యం, కోడిగుడ్లు, చిక్కీలు అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యాబోధనతో పాటు పరిసరాల పరిశుభ్రత పై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం గ్రామానికి చెందిన రైతు వెంకటరామిరెడ్డి పొలాన్ని ఉపాధి హామీ ఏపీ ఎం రఘునాథ్ రెడ్డితో కలిసి పరిశీలించారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసులు

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్ఠ

## సీతారామ నామస్మరణతో పులకించిన గంటాపురం .. భక్తి పారవశ్యంలో గ్రామస్థులు..

**బత్తలపల్లి, అక్టోబర్ 3:**
భక్తి పారవశ్యం, వేద మంత్రోచ్ఛారణల నడుమ మండలంలోని గంటాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం ఎదుట ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంను భారీగా తరలివచ్చిన భర్తజనసందోహం మధ్య వైభవోపేతంగా గ్రామ పెద్దలు నిర్వహించారు. శనివారం వేదపండితులు పార్థసారధిశర్మ ఆధ్వర్యంలో 11 మంది వేదపండితులు, దేవాలయ అర్చకులు గోపాలు, ధ్వజస్థంభం దాతలు చీనీకాయల వ్యాపారి జాంపుల వెంకటరాముడు, కుమారులు వెంకటేష్, జయరాములు. శ్రీనివాసులు తమ కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



ఆలయం ముందు ధ్వజస్తంభం ప్రతిష్ఠిస్తున్న గ్రామస్తులు



క్రేన్ సహాయంతో ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

గ్రామ పెద్దలు సైతం పూజల్లో పాల్గొన్నారు. శనివారం ఉదయం ప్రాతఃకాల పూజ, శ్రీగణపతి నవగ్రహ సహిత, మూల మంత్రహోమములు, శ్రీసుందరకాండ పారాయణము,ధ్వజస్థంభానికి పంచామృతాభిషేకం అనంతరం రెండు క్రేన్ సహాయంతో 20 అడుగులు ఉన్న ద్వజస్థంభాన్ని జయజయ ధ్వనుల మధ్య ప్రతిష్టంపజేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని పూజల్లో పాల్గొన్నారు. ప్రతిష్ఠ అనంతరం ధ్వజస్థంబానికి నారికేశాలను సమర్పించారు. ఆనంతరం సాయంత్రం మూల విగ్రహములు గ్రామోత్సవం, శిఖర కలశస్థాపన, శయ్యాది వాస దాన్యాది వాసములు. దీక్షా హోమము వేద స్వస్తి, మహామంగళ నీరాజనము అనంతరం తీర్థప్రసాదాలను ఇందజేశారు. కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు. ఇలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మారువేశంలో ఆసుపత్రి తనిఖీ

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు రూటే సెపరేటు..**

**రోళ్ల, అక్టోబర్ 4:**
మడకశిర శాసనసభ్యులు ఎంఎస్ రాజు ప్రభుత్వాసుపత్రిని మారువేషంలో వెళ్లి తనిఖీ చేశారు. శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తలకు క్యాప్,



రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



ఆసుపత్రి సేవలపై నర్సులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

ముఖానికి మాస్క్ వేసుకొని మారువేషంలో ప్రభుత్వాసుపత్రిలోకి వెళ్లి రోగులకు అందుతున్న వైద్యాసేవలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం డ్యూటీ డాక్టర్లు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు . ఆసుపత్రికి మారువేషంలో వచ్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చూసి రోగులు అవాక్కయ్యారు. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పనితీరుకు మడకశిర నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు గుప్పించారు.

# దైవకార్యం ఎంతో పవిత్రమైంది

**మాజీ మంత్రి శంకర నారాయణ ..**

**బత్తలపల్లి, అక్టోబర్ 3 :**
సీతారామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగుతున్న వేళ, నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవానికి మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మనిషి జీవితంలో దైవకార్యం ఎంతో పవిత్రమైనది అని కొనియాడారు.భక్తి పారవశ్యం, వేద మంత్రోచ్ఛారణల నడుమ బత్తలపల్లి మండలం గంటాపురం గ్రామం భక్తి వాతావరణంలో మునిగిపోయింది. నూతనంగా నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ప్రతిష్ఠా కార్యక్రమాలలో భాగంగా శనివారం జరిగిన ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా



మాజీ మంత్రి శంకర నారాయణకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



ధ్వజస్తంభ ప్రతిష్ఠలో పాల్గొన్న మాజీ మంత్రి శంకర నారాయణ

జరిగింది. "దైవకార్యం ఎంతో పవిత్రమైనది" అని ఈ సందర్భంగా మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. ధ్వజస్తంభం ప్రతిష్ఠకు హాజరైన ఆయనకు గ్రామ పెద్దలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముఖ్యంగా, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ ప్రతిష్ఠా కార్యక్రమం చూసేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నిరంతరాయంగా వినిపించిన సీతారామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ దైవకార్యంలో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని మాజీ మంత్రి తెలిపారు. ఆయన గ్రామ ప్రజలతో కలిసి అన్నదానంలో భోజనం చేసి వారిని పలకరించారు.?ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్ కుమార్, కొంక ప్రసాద్, వ్యాపారం పెద్దప్ప కార్యకర్తలు పూజలు నిర్వహించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# భూముల రీసర్వేపై అవగాహన ర్యాలీ

**ముదిగుబ్బ, అక్టోబర్ 4:**
ముదిగుబ్బ మండలంలోని తిమ్మనాయిని పాలెం గ్రామంలో శనివారం భూముల రీ సర్వే పై అధికారులు ర్యాలీ నిర్వహించారు. తహశిల్దార్ నారాయణస్వామి, సీనియర్ సర్వేయర్ మురళి, మండల సర్వేయర్ సుశాంతి గ్రామంలోని వీధుల్లో ర్యాలీ చేశారు. అనంతరం రచ్చకట్టపై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రీసర్వ్ వల్ల చేకూరే ప్రయోజనాలు గురించి వారు వివరించారు. తరాల నుండి వంశపారంపర్యంగా ఉమ్మడిగా ఉన్న భూములను ఈ సర్వే సమయంలో రైతులు ఉమ్మడిగా ఐకమత్యంతో చూపిన గట్ల మేరకు విభజించి వాటికి ప్రత్యేకమైన ఎల్పి నంబర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ అవకాశాన్ని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# పౌష్టికాహారంతోనే అందరికీ ఆరోగ్యం

**ముదిగుబ్బ, అక్టోబర్ 4:**
పౌష్టికాహారం తీసుకుంటేనే చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ సూచించారు. ముదిగుబ్బ పాత ఊరిలో అంగన్వాడి కేంద్రం 3లో శనివారం గర్భవతులు, బాలింతలతో సమావేశం నిర్వహించారు. నూనె, చక్కెర, ఉప్పు అధికంగా వాడడంతో మధుమేహం, బ్లడ్ ప్రెజర్, కొలెస్ట్రాల్ పెరిగి వివిధ రకాల వ్యాధులకు గురవడం జరుగుతుందన్నారు. బాలింతలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ తల్లిపాలు బిడ్డ కందినప్పుడే మాతా శిశు వులిద్దరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. పౌష్టిక లోపాలు అధిగమించాలంటే ఆకుకూరలు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తీసుకోవాలని అప్పుడు ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.



అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రమ్మ

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**ప్రమాదంలో తండ్రి మృతి, కొడుకుకు తీవ్ర గాయాలు**

**బత్తలపల్లి, అక్టోబర్ 4:**
బత్తలపల్లి-నార్పల రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి చెందగా, కొడుకు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటన వెంకట గారి పల్లి క్రాస్ వద్ద శుక్రవారం జరిగింది.?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, తాడిమర్రి మండలం పుల్లంపల్లి గ్రామానికి చెందిన గోనుగుంట్ల రాజశేఖర్ తన తండ్రి గోనుగుంట్ల చింతల రాయుడుతో కలిసి ద్విచక్ర వాహనంపై బత్తలపల్లికి వస్తున్నారు. వెంకటగారిపల్లి క్రాస్ వద్దకు రాగానే, ముందు వెళు తున్న పుల్లానారాయణ పల్లికి చెందిన పుల్ల ఆదినారాయణ రెడ్డి మోటార్ సైకిల్ను సడన్గా కుడి వైపుకు తిప్పడంతో వెనుక వస్తున్న వీరి బైక్ ఢీకొట్టింది.?ఈ ప్రమాదంలో చింతల రాయుడు, రాజశేఖర్ రోడ్డుపై పడిపోయి గాయపడ్డారు. స్థానికులు వారిని వెంటనే బత్తలపల్లి ఆర్డీటీ హాస్పిటల్లో చేర్పించారు. అయితే, చింతల రాయుడుకు బలమైన రక్త గాయాలు కావడంతో పరిస్థితి విషమించింది. మెరుగైన చికిత్స కోసం అనంతపురంకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆయన మృతి చెందారు.?కుమారుడు రాజశేఖర్ శుక్రవారం రాత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.



ప్రమాదంలో మరణించిన చింతల రాయుడు (ఫైల్ ఫోటో)

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు కాదా

## చలో విజయవాడ ధర్నా విజయవంతం చేయండి.. ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి..

**నంబులపూలకుంట, అక్టోబర్ 4:**
రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ నందు వేలాది మంది ఉపాధ్యాయులతో నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం కదిరి పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ధర్నా పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరణ చేసిన సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్ గౌస్ లాజం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే సకాలంలో డిఏలు ఇస్తామని, పిఆర్ సి కమిషన్ నియమించి, మధ్యంతర భృతి ప్రకటిస్తామని, మెరుగైన పెన్షన్ విధానం తీసుకొస్తామని, విడతల వారీగా ఆర్థిక బకాయిలు చెల్లింపు చేస్తామని, బోధనేతర పనులు రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి ఏ ఒక్క హామీ అమలు కాలేదని తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వామ్యాలని వారి బాగోగులు చూడాల్సిన బాధ్యత, చిత్తశుద్ధితో సమస్యలను పరిష్కరించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వం పై లేదా అని ప్రశ్నించారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు వైపు అడుగులు వేయాలని, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలు మెమో 57 అమలు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నాయని , మన రాష్ట్రంలో మాత్రం మెమో 57 అమలుపై మీనమేషాలు లెక్కిస్తున్నారని తెలిపారు. నిత్యాసర ధరలు ఆకాశాన్నంటుతున్న వేళ 4 డిఎ లు పెండింగ్లో పెట్టడం అన్యాయమని వెంటనే పెయింటింగ్ డిఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండు సంవత్సరాలు పైబడి పి ఆర్ సి ఆలస్యమైందని, పిఆర్సి కోసం ఉద్యోగ ఉపాధ్యాయులు ఆశగా ఎదురు చూస్తున్నారని వెంటనే 12వ పిఆర్సి కమిషన్ నియమించి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను ప్రభుత్వం పరిష్కరించి పదోన్నతులకు మార్గం సుగుమం చేయాలని కోరారు. పురపాలక ఉపాధ్యాయులకు జిపిఎఫ్ సౌకర్యం కల్పించి, అర్బన్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలల పరిధిలో ఉపాధ్యాయుల కొరతను నివారించి అవసరమైన పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. దీర్ఘకాలిక బకాయిలను విడతల వారీగా మంజూరు చేసేందుకు కార్యాచరణ ప్రకటించారని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు



మాట్లాడుతున్న ఫ్యాప్టో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి

బడా హరిప్రసాద్ రెడ్డి, షామీవుల్లా మాట్లాడుతూ ఎంటిఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు పెంచి, వారి సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వెంటనే మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరారు. కారుణ్య నియామకాల్లో జాప్యం తగదని వెంటనే మరణించిన ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం బాసటగా నిలిచి కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చించి విద్యారంగ, ఆర్థిక సమస్యలను పరిష్కారించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నుండి జవహర్, ఆంజనేయులు, రమేష్ ఏపీటీఎఫ్ నుండి ఆదిబయన్న, రాజశేఖర్, నారాయణ యూటిఎఫ్ నుండి తాహిర్ వలి, హనీఫ్ ఖాన్, భార్గవ్, ఏపీటీఎఫ్ 1938 వెంకటేష్ బాబు, చాంద్ బాషా , అంజన్ రెడ్డి, డిటిఎఫ్ నుండి షర్ఫుద్దీన్, మౌలాలి, వెంకట చలమయ్య, రూటా నుండి హతావుల్లా ఈదుల్లా , వైయస్ఆర్టిఏ నుండి శ్రీనివాసులు, రఘునాథరెడ్డి, రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఫ్యాప్టో నాయకులు, ఉపాధ్యాయులు,
జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయినులు



ఛలో విజయవాడ కరపత్రాలు విడుదల చేసిన ఉపాధ్యాయులు

# ఛలో విజయవాడ జయప్రదం చేయండి

**కరపత్రాలు విడుదల ..**

**పెద్దకడబూరు, అక్టోబర్ 4 :**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న జరిగే ఛలో విజయవాడ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు కోరారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబలదిన్నె గ్రామంలో ఛలో విజయవాడ కార్యక్రమం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కలిగించి పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యలను పరిష్కరించాలని, 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల గ్రాట్యూటీ, పిఎఫ్ తదితర బెనిఫిట్స్ సకాలంలో చెల్లించాలని కోరుతూ అక్టోబర్ 7న విజయవాడ ధర్నా చౌక్ నందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లప్ప, రవీంద్ర, నబి సాహెబ్, గుంటప్ప, ఈరన్న, దామోదర్, రాజేంద్ర, దరగయ్య, శ్రీధర్, బీరప్ప, నాగజ్యోతి, హేమ, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

# అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ఎమ్మార్పీఎస్ డిమాండ్..**

**కోసిగి. అక్టోబర్ 4 :**
చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గురువారం రాత్రి సమయంలో నిప్పు అంటించి సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలంటూ కోసిగి మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చింతకుంట సామెల్ ప్రభుత్వ న్ని డిమాండ్ చేశారు.అలాగే జరిగిన సంఘటనను వారు తీవ్రంగా ఖండించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం తాలూకా ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ కొట్టాల జయన్న మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పంటించినటువంటి మనువాద మతోన్మాదులను ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కఠినంగా శిక్షించాలంటూ ఇలాంటి సంఘటనలు మరి ఎక్కడ జరగకుండా ప్రభుత్వం వారు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కాలిన విగ్రహ స్థలంలో ప్రభుత్వం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యదర్శి వందగల్లు నరసయ్య, సజ్జలగుడం నరసింహులు, పెద్ద బొంపల్లి జేమ్స్, పెద్ద బొంపల్లి శాంతిరాజు, వందగల్లు హనుమంత పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**భీమవరం, అక్టోబర్ 4:**
భీమవరం మున్సిపల్ కార్యాలయంలో "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమాన్ని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ప్రారంభించారు. ఆయనతో పాటు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఎమ్మెల్యే మరియు పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 8,489 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.12.73 కోట్లు జమ చేయడం జరిగింది.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించాలి

**టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు**



**పెద్దకడబూరు అక్టోబర్ 4 :**
వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని పెద్దకడబూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరులో మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణాలలో ఉన్న వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారన్నారు. ఏపీలో ఉన్న వాల్మీకులను కూడా ఎస్టీ జాబితాలో చేర్పించే విధంగా కూటమి నాయకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వాల్మీకి, బోయలను ఎస్టీల్లో చేర్చాలని ఎన్నో ఏళ్ల నాటి కలను సాకారం చేస్తూ పార్లమెంటులో చట్టమయ్యేలా చూడాలని కోరారు. సామాజిక హోదాలో మార్పు కోసం రాష్ట్రంలోని వాల్మీకి, బోయలు ఎప్పటి నుంచో ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాల్మీకి , బోయలు ఎస్టీ తెగలకు చెందినవారని 1961లో ఆనాటి సెన్సస్ కమిషన్ ఆఫ్ ఇండియా, అంత్రపాలజిస్ట్ రాయి బర్మన్ ప్రకటించిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఏపీ ట్రైబల్ కమిషన్ తోపాటు 2017లో సత్యపాల్ కమిటీ కూడా ఎస్టీల్లో చేర్చాలని సిఫార్సు చేసిందన్నారు. ఎస్టీల్లో చేర్చాలని తొలి ఆలోచన చేసిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఆయన ఆలోచనలను కార్యరూపంలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2017 డిసెంబర్ 2న అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అంశాన్ని ప్రతిపాదించారన్నారు. ఆయన ప్రతిపాదన మేరకు శాసనసభ తీర్మానం చేస్తూ కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున మరోసారి అసెంబ్లీలో తీర్మానిస్తూ కేంద్రానికి సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 7న వాల్మీకి జయంతి ఉందని, ఆ రోజు ఎలా గడపాలో అర్థం కాని సందిగ్ధత వాల్మీకి బోయల్లో నెలకొందన్నారు. జిల్లాలో వాల్మీకి నాయకులు కలిసికట్టుగా ఉండి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వాల్మీకుల సమస్యను వివరించి అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ షా తోపాటు ఇతర ప్రభుత్వ పెద్దలకు నచ్చజెప్పి పార్లమెంటులో చట్టం చేసేలా చూడాలని కోరారు. బీజేపీ, జనసేన నేతల కూడా కేంద్రం వద్ద ఉన్న పలుకుబడిని ఉపయోగించి చట్టం చేసేలా సహకరించాలని డిమాండ్ చేశారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ..**

**పెద్దకడబూరు, అక్టోబర్ 4 :**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు కూటమి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబళదిన్నె గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి, ఉల్లి, మిరప పంటలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో పంటలు పూర్తిగా దెబ్బతినడం వల్ల రైతులకు అపార నష్టం జరిగిందన్నారు. భారీ వర్షాలకు ఖరీఫ్ సీజన్లో రైతులు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి, మిరప, ఉల్లి పంటలు సాగు చేశారన్నారు. అయితే భారీ వర్షాలు వల్ల చేతుకొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, దీంతో రైతన్నలకు అప్పుల భారం పెరిగిపోయి దిక్కుతోచని స్థితిలో రైతన్నలు ఉన్నారన్నారు. భారీ వర్షాలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతన్నలను కూటమి ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలపై సర్వే చేసి పంట నష్టపరిహారం కోసం సంబంధిత అధికారులు నివేదికలను తయారు చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 20 వేలు చొప్పున పంట నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు కూడా రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

కార్యక్రమంలో వైసీపీ కార్యనిర్వాహక మండల రాష్ట్ర సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు జాము మూకయ్య, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, వైసీపీ నాయకులు ఈరన్న, నరసప్ప, మారెన్న, నరసప్ప, ఆంజనేయ, పెద్ద భీమరాయుడు, శేఖర్, గోపాల్, హుసేని, అనుమప్ప, కాసిం , సత్తిరెడ్డి, చిన్న బీమరాయుడు తదితరులు పాల్గొన్నారు.



భారీ వర్షాలకు దెబ్బతిన్న మిరప పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి. భారీ వర్షాలకు దెబ్బతిన్న మిరప పంట

# పశువుల ఆసుపత్రిలో నీటి తొలగింపు

**సర్పంచ్ పాల్ దినకర్..**

**కౌతాళం, అక్టోబర్ 4:**
కౌతాళం మండల కేంద్రంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో నీళ్లు నిండుగా ఉన్న పశువుల ఆస్పత్రి కింద ఎద్దులు పశువుల జ్వరం వస్తే పశువుల ఆసుపత్రి వెళ్తే అక్కడ నీటితో నిలిచి ఉండడంతో పశువుల ఆసుపత్రి రైతులు వెంటనే ఈ యొక్క ఆసుపత్రిని శుభ్రం



పశువుల ఆసుపత్రిలో పిచ్చి మొక్కలను తొలగించిన ఎంపీటీసీ బుజ్జి స్వామి



పశువుల ఆసుపత్రిలో నీళ్లను తొలగించిన సర్పంచ్ పాలిదినకర్

చేయించాలని కోరారు ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రాలయం ఎమ్మెల్యే శ్రీ. వై బాలనాగిరెడ్డి మా యొక్క పశువుల ఆసుపత్రిని శుభ్రం చేయించాలని కౌతాళం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు దేశాయ్ ప్రహ్లాద్ ఆచారి కి తెలిపారు వెంటనే సర్పంచ్ పాల్ దినకర్ ఎంపీటీసీ బుజ్జి స్వామి పశువుల ఆసుపత్రి సందర్శించి వెంటనే వర్షపు నీరును తొలగించారు ఎంపీపీ నిధుల ద్వారా వెటర్నరీ గవర్నమెంట్ హాస్పటల్ కాంపౌండ్ నందు నిల్చి ఉన్న నీటిని, గడ్డిని మరియు చెత్త చెదరమును తొలగించి ఆపై నేల ఆరిన వెంటనే గరుసు వెయ్యడం జరుగుతుంది అని వైస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎంపీపీ బుజ్జి స్వామి సర్పంచ్ పాల్ దినకర్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

**కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు చెన్నప్ప ..**

**కౌతాళం, అక్టోబర్ 4:**
ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా కౌతాళంలో ఆటో డ్రైవర్ల యూనియన్ తరపున సీఎం చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం చేశారు. అర్హులుగా రాష్ట్రంలో 2 లక్షల 90 వేల 234 మంది డ్రైవర్లుగా గుర్తించారు. లబ్ధిదారు జాబితాలో అర్హులైన వారు లేకపోతే సమస్యను



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఆటో డ్రైవర్లు



జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్పకు సన్మానం చేస్తున్న ఆటో డ్రైవర్లు

పరిష్కరించి వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చుదామని జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో మాట్లాడి త్వరలో ఆటో స్టాండ్‌కు స్థలం కేటాయిస్తామని కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, తిప్పలదొడ్డి నీలకంఠ, ‹ రెడ్డి, రాజబాబు, సిద్ధు, చౌదరి, సోమన్న ,మంజునాథ్, రఘురాం, భీమయ్య, పూగి నాగప్ప, భీమయ్య ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మహెబూబ్ సుభాని ఊరుసు మహోత్సవం

**పాల్గొన్న టీడీపీ నాయకులు..**

**ఎమ్మిగనూరు. అక్టోబర్ 4 :**
ఎమ్మిగనూరు పట్టణంలో గ్యార్మీ షరీఫ్ సందర్భంగా మహెబూబ్ సుభాని ఊరుసు మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఎమ్మిగనూరు పట్టణంలోని హసన్ బేగ్ వీధిలో మహబూబ్ సుభాని ఉరుస్ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు



టిడిపి నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్‌ను సన్మానించిన దృశ్యం



మహెబూబ్ సుభాని ఊరుసులో పాల్గొన్న టిడిపి నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్

పట్టణ టిడిపి నాయకులు భాస్కర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. స్వామివారిని ప్రత్యేక ఫాతిహాలు చేసి దర్శించుకున్నారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న భాస్కర్ల చంద్రశేఖర్ గారికి దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ ఊరుసు కార్యక్రమంలో జామియా మసీద్ నూతన కమిటీ అధ్యక్షులు షబ్బీర్, టిడిపి నాయకులు గట్టు అల్తాఫ్, మోయిన్, జహీర్, వీరేంద్ర, మన్సూర్, తురేగల్ నజీర్ అహ్మద్, నవీన్ కుమార్, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న టీడీపీ నాయకులు

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం**

**పెద్దకడబూరు, అక్టోబర్ 4 :**
ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందని టీడీపీ నాయకులు డీలర్ నరసింహులు, సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు చంద్ర, ఏక్ హనుమంతు స్పష్టం చేశారు. శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో లేకపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు ఏకంగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడం చాలా సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డీలర్ నాగప్ప, సుకుమార్, లింగప్ప, యల్లప్ప, తాయన్న, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



హెల్మెట్ ప్రాధాన్యతను వివరిస్తున్న ఏఎస్ఐ శివరాములు

# రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలి

**ఏఎస్ఐ శివరాములు..**

**పెద్దకడబూరు, అక్టోబర్ 4 :**
రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఏఎస్ఐ శివరాములు సూచించారు. శనివారం పెద్దకడబూరులోని పోలీసు స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనాలపై వెళుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని, అతి వేగం చాలా ప్రమాదకరమన్నారు. పరిమితికి మించి వాహనాలను వేగంగా నడపరాదన్నారు. రోడ్డు భద్రత నియమాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పోషణ మాసం కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపర్వైజర్ క్యాతాయిని

# పోషకాహారం తీసుకోండి ఆరోగ్యవంతులుగా ఉండండి

**కోసిగి, ఆక్టోబర్ 4:**
కోసిగి గ్రామంలోని 10వ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమము సూపర్ వైజర్ కాత్యాయిని ఆధ్వర్యంలో శనివారం నాడు ఏర్పాటు చేశారు. కోసిగిలోని 8, 10, 12, 13, 14, 15వ అంగన్వాడీ సెంటర్ల కార్యకర్తలు మరియు ఏంఎల్ హెచ్ పి, ఆశావర్కర్లు, బాలింతలు గర్భవతులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ క్యాతాయిని మాట్లాడుతూ ప్లాస్టికు వీడ్కోలు - ప్రకృతికి స్వాగతం మనం మారితే. భూమి మారుతుందన్నారు. వస్త్ర సంచి మన స్నేహితుడని - ప్లాస్టిక్ మన శత్రవు అని ప్లాస్టిక్ వాడడం మానేసి పచ్చని భూమిని నిలుపుదామన్నారు.. అలాగే పోషక ఆహారం తీసుకోవాలని, చిరుదాన్యాలు తీసుకోవాలని అంగన్ వాడి కేంద్రాలలో అందించే వాటిని గురించి తెలియ జేయడం జరిగింది. ఇందులో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి,లూసమ్మ,నాగలక్ష్మి, వరలక్ష్మి భీమలింగమ్మ, దేవి పాల్గొన్నారు.

# 8వ రాష్ట్రీయపోషణ మాసోత్సవాలు

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 4:**
ఎమ్మిగనూరు మండలపరిధిలో సోగనూరులో బైకు ర్యాలీ నిర్వహించారు ఐసిడిసి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, మహిళలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఐసిడిసి సూపర్వైజర్ కే నీలమ్మ మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు గుడ్లు, మాంసం, పాలు, పెరుగు, ఆకు కూరగాయలు వంటి పోషకాహారం తీసుకోవాలని, సరైన ఆహారం తీసుకుంటే ఆహార లోపాన్ని ఎదుర్కోవచ్చుని, పుట్టిన బిడ్డలకు ముర్రపాలు పట్టించడం మంచిదని తెలిపారు. కార్యక్రమంలో తల్లులు గర్భిణీలు, బాలింతలు, విఆర్ఓ ఈరన్న, అంగన్వాడీ కార్యకర్తలు చిట్టెమ్మ ఉమాదేవి శశికళ షర్మిల గ్రామపెద్దలు పాల్గొన్నారు.



సోగనూరులో బైకు ర్యాలీ నిర్వహించిన దృశ్యం



విజేలలకు ట్రోఫీ అందిస్తున్న నిర్వాహకులు

# క్రికెట్ టోర్నమెంట్ విజేత డేర్ డెవిల్స్ వారియర్స్

**అగళి, అక్టోబర్ 4 :**
దసరా పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గత రెండు రోజుల నుంచి నిర్వహించిన టోర్నమెంటు లో ఆరు జట్లు పాల్గొనగా ఇందులో డేర్ డెవిల్స్ వారియర్స్ ఐకాన్ స్టార్స్ ఫైనల్కు చేరుకోగా ఫైనల్ మ్యాచ్ లో డేర్ డెవిల్స్ వారియర్స్ మొదటి విజేతగా నిలిచారు. రన్నర్ గా ఐకాన్ స్టార్స్ నిలిచింది, విజయం సాధించిన డేర్ డెవిల్స్ వారియర్స్ కెప్టెన్ మంజునాథ్ కు దివాకర్ ప్రథమ బహుమతి కింద 11111 నగదును ట్రోఫీని అందించారు,ద్వితీయ బహుమానం ఐకాన్ స్టార్ కెప్టెన్ స్టూడియో నర్సింమూర్తి కి హరీష్ 6666 బహుమతిని ట్రోఫీని, తృతీయ బహుమతి బ్లాస్టర్ కెప్టెన్ రక్షిత్, కినరసింహమూర్తి 4444 రూపాయలను ట్రోఫీని అందజేశారని నిర్వాహకులు తెలిపారు.



విజేలలకు ట్రోఫీ అందిస్తున్న నిర్వాహకులు

# ఆది కర్మయోగి నిధులతో మౌలిక సౌకర్యాలు

*నీతి ఆయోగ్ ప్రతినిధి సందీప్ ..*

**హిరమండలం, అక్టోబర్ 4 :**
హిరమండలం మండలంలోని మర్రిగూడ గిరిజన గ్రామంలో శనివారం గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ప్రతినిధి సందీప్ మాట్లాడుతూ ఆది కర్మయోగి అభియాన్ ద్వారా గిరిజన గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పనకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కేంద్ర పథకాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అనంతరం సారవకోట మండలంలోని సవరబొంతు గ్రామం లో గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిపివో సతీష్ కుమార్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మర్రిగూడ గిరిజన గ్రామంలో అధికారులు, ప్రజలతో సమావేశమైన నీతి ఆయోగ్ ప్రతినిధి సందీప్

# డిజిటల్ స్కాన్ బుక్ విడుదల

## మడకశిర వైయస్సార్‌సిపి సమన్వయకర్త ఈర లక్కప్ప..

**అమరాపురం, అక్టోబర్ 4:**
అమరాపురం వైయస్సార్ సర్కిల్‌లో శనివారం మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ .సీ.పీ. సమన్వయకర్త ఈరల కప్ప డిజిటల్ స్కాన్ బుక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం డిజిటల్ స్కాన్ బుక్కును విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు హల్కూర్ కాంతరాజు, మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో మడకశిర నియోజకవర్గం వైయస్సార్ సి.పి. సమన్వయకర్త ఈరలకప్ప, మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్సార్ సి.పి. నాయకులు కార్యకర్తలు పై అక్రమంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రెడ్ బుక్ ప్రారంభించి అక్రమ కేసులు బనాయించి కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని 2029లో మరల ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. డిజిటల్ స్కాన్ బుక్కులో నమోదు అయినా వారిని వదలి పెట్టమని హెచ్చరించారు. వైయస్సార్ పార్టీ కార్యకర్తలు ఆ ధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో



డిజిటల్ స్కాన్ బుక్ విడుదల చేస్తున్న మడకశిర వైఎస్ఆర్ సీ.పీ. సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు

ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, బసవనపల్లి సర్పంచ్ నరసింహప్ప, బసవనపల్లి వై, ఎస్. ఆర్. సి.పి. పంచాయతీ అధ్యక్షుడు శివారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్,, వైయస్సార్ సి.పి. సీనియర్ నాయకులు ఆటో తిప్పయ్య, నారాయణప్ప, జీ.కే. మూర్తి., సురేష్, మాజీ డీలర్ రామచంద్రప్ప, రాజేష్, హనుమంతరాయ, ఆలదపల్లి కృష్ణమూర్తి,, హేమావతి మంజునాథ్, నిద్ర గట్ట నటరాజ్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



డిజిటల్ స్కాన్ బుక్ విడుదల చేస్తున్న మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ సీ.పీ. సమన్వయకర్త ఈరలకప్ప, నాయకులు వైయస్సార్ సిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు హల్కూర్ కాంతరాజుతో సీనియర్ నాయకులు

# ఘనంగా అమ్మాజీ కావల్లేశ్వరి ఉత్సవాలు

## మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ..

**అగళి, అక్టోబర్ 4:**
మండల పరిధిలోని మధుడి గొల్లహట్టి గ్రామంలో ఐదు రోజులపాటు దేవుళ్ళ ఉత్సవాలు ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ అమ్మాజీ కావల్లేశ్వరి, చిత్రలింగేశ్వర స్వామి, మేలకుంటే రంగనాథ్ స్వామి, సిద్ధేశ్వర స్వామి తిమ్మప్ప స్వామి ఐదు దేవుళ్లకు వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేసి శాస్త్రవేత్తంగా భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. బుధవారం ఆయుధపూజ, జండ మాను ఎత్తడం,జంబూ పూజ తోపాటు అమ్మవారికి జ్యోతుల ఉత్సవాలు నిర్వహించినట్లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్ప కంచ యాదవ్ తెలిపారు.ఈ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ భక్తిశ్రద్దలతో ఆధ్యాత్మికను పెంపొందించుకోవాలని తెలిపారు.శుక్రవారం పెద్ద ఎత్తున అమ్మవారికి ఉత్సవం నిర్వహించి వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. వచ్చిన అతిథులందరికీ పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జి జె రాజన్న, జడ్పీటీసీ ఉమేష్,కన్వీనర్ తిప్పేస్వామి, సీనియర్ టిడిపి నాయకులు కే ఎన్ రమేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్



మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

కేంచయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్, మాజీ ఎంపీపీలు బసవరాజు, నరసింహప్ప,యువ నాయకులు బొమ్మసానిపల్లి ఎస్బిఐ మంజునాథ్,మధూడి గొల్లహట్టి కొమరెపల్లి గొల్లహట్టి, రెడ్డిహళ్లి గొల్లహట్టి, ఇరిగేపల్లి గొల్ల హట్టి,పళారం గొల్లహట్టి, బుక్కపట్నం గొల్లహట్టి,తదితర గొల్ల హట్టిల గౌడ కులస్థులు,12 కైవాడస్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న గుండుమల తిప్పేస్వామి. అతిథులను సన్మానించిన దృశ్యం

# వాల్మీకి మహర్షి జయంతిని బహిష్కరిస్తున్నాం

*వాల్మీకి అంతర్రాష్ట్ర కోఆర్డినేటర్ మంజునాథ్ ..*

**అగళి, అక్టోబర్ 4 :**



వాల్మీకుల పట్ల వాల్మీకుల జాతి పట్ల ఈకూటమి ప్రభుత్వంవ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహర్షి వాల్మీకి జయంతి పండుగను బహిష్కరణ చేస్తున్నామని వాల్మీకి అంతరాష్ట్రియ కోఆర్డినేటర్ మంజునాథ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతిని మేమే మా పల్లెల్లో, మా వీదుల్లో నిర్వహించాలని మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానించిందని అన్నారు కూటమి ప్రభుత్వం వలన వాల్మీకి బోయలకు ఎటువంటి మేలు జరగలేదని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యపాల్ కమీషన్ ఆమలు చేసి వాల్మీకి బోయలను గిరిజన తెగల జాభితాలో చేరుస్తామని చంద్ర బాబూ నాయుడు 2024 ముందు ఎమ్మిగనూరు, ఆలూరు ఎన్నికల ప్రచార సభలో హామి ఇచ్చి మా ఓట్లు దండుకొని గద్దెనెక్కి మమ్మల్ని మాసమస్యలను గాలికొదిలేశారని, అదే విధంగా కనీసం ఒక్క రూపాయి నిధులు లేని ఒక్క కుటుంబం బాగు పడని ఓ పనికి మాలిన కార్పోరేషన్ ఏర్పాటుచేసి వాల్మీకులను ఉద్దరించిన మాదిరిగా మాట్లాడు తున్నారని దీనికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం నియమించే మహర్షి వాల్మీకి జయంతిని వాల్మీకులు అందరూ బహిష్కరణ చేసి మన మహర్షి జయంతిని మనమే నిర్వహించుకుందాం అని మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు మంజునాథ్ అంతర్ రాష్ట్ర కోఆర్డినేటర్ పిలుపునిచ్చారు.



వరద ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

# వరద ముంపు గ్రామాల్లో కేంద్ర మంత్రి పర్యటన

**హిరమండలం, అక్టోబర్ 4 :**
అల్పపీడన ప్రభావంతో ఒరిస్సా క్యాచ్ మెంట్ ఏరియాలో కురిసిన భారీ వర్షాలకు వంశధార,మహేంద్ర తనయ నదులు ఉధృతంగా ప్రవహించి నదీ పరివాహక గ్రామాలు,పంట పొలాలు అతలాకుతలం చేసింది.శనివారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మండలంలోని తుంగ తంపర, జిల్లేడుపేట గ్రామాల్లో పర్యటించారు.నీట మునిగిన పంట పొలాలు, కోతకు గురైన తుంగ తంపర కరకట్ట ఆయన పరిశీలించారు.పంట నష్ట పోయిన రైతులు పరిహారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ , ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు కలమట.వెంకటరమణ, డాక్టర్ మామిడి సాయి గణేష్ టెక్కలి ఆర్డిఓ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తగ్గుముఖం పట్టిన వంశధార

**హిరమండలం, అక్టోబర్ 4 :**
అల్పపీడన ప్రభావంతో ఒరిస్సా క్యాచ్ మెంట్ ఏరియాలో కురిసిన వర్షాలకు ఉప్పొంగిన వంశధార శని వారం తగ్గుముఖం పట్టింది.గొట్టా బ్యారేజి కి చేరుతున్న వరద నీటిని 22 గేట్లు ఎత్తి నదీ దిగువ భాగానికి అధికారులు విడిచి పెడుతున్నారు. బ్యారేజి ఎగువ ప్రాంతంలో వర్షాలు తగ్గి పోయాయి.నదీ 1.04 లక్షల క్యూసెక్కుల ప్రవహించిన వరద క్రమేపీ తగ్గుతూ రాత్రికి 37 వేలు క్యూసెక్కుల నదీ లో వరద నీరు ప్రవహిస్తోందని డిఇ సరస్వతి తెలిపారు.

# ఆటో డ్రైవర్ల బ్యాంకు ఖాతాలో రూ.15 వేలు జమ

## ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ..

**అగళి, అక్టోబర్ 4 :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవ పేరున ప్రతి డ్రైవర్ బ్యాంకు ఖాతాలో రూ.15000 జమ చేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమం శనివారం లాంచనంగా ముఖ్యమంత్రి ప్రారంభించారు.ఇందులో భాగంగా శనివారము ఉదయం 10 గంటలకు మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అగళి మండల ఆటో డ్రైవర్లు అగలి పంచాయతీ నుండి నలుగురు మధూడి పంచాయతీ నుండి ముగ్గురు,రావుడి పంచాయితీ నుండి నలుగురు, నరసంబూది పంచాయతీ నుండి ఇద్దరు,మొత్తం 13 మంది బ్యాంకు ఖాతాలలో ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున జమ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్



ఆటో డ్రైవర్లతో మండల నాయకులు

తిప్పేస్వామి,క్లస్టర్ ఇన్చార్జ్ శివకుమార్, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కెంచప్ప యాదవ్, శివరాములు, యువ నాయకుడు బొమ్మసానిపల్లి ఎస్బిఐ మంజునాథ్,యూనిట్, బూత్ ఇంచార్జి లు, సర్పంచులు, ఎంపిటిసిలు,వివిధ హోదాలలో వున్న సీనియర్ నాయకులు,కార్యకర్తలు అందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేసారని మండలనాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు చేసేది చెబుతారు చెప్పింది చేస్తారు. దసరా పండుగను పురస్కరించుకొని ఆటో డ్రైవర్ల కళ్ళలో ఆనందం నింపాలన్న ఉద్దేశంతో దసరా కానుకగా ఆటో డ్రైవర్ సేవ పథకం ప్రారంభించారని ఇకమీదట ప్రతి సంవత్సరం అర్హతఉన్న ప్రతి ఆటో డ్రైవర్ కు ఆర్థికంగా చేయూతను అందించాలన్న ఉద్దేశంతో సాయంగా 15 వేల రూపాయలు జమ చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వంలో కేవలం కొంతమంది ఆటో డ్రైవర్లకు పదివేల రూపాయల మాత్రమే ఇచ్చిందని ఇప్పుడు తమ కూటమి ప్రభుత్వంలో ప్రత్యేక ఏటా 15 వేల రూపాయల చొప్పున అందజేస్తుందన్నారు.



ఆటో డ్రైవర్లకు అభినందనలు తెలియజేస్తున్న మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు

# సమావేశానికి హాజరుకాని అధికారులపై ఆగ్రహం

## ఎంపీపీ ఈటే రాము.. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చర్యలు.. తహసిల్దార్ దేవేందర్ ..

**నంబులపూలకుంట: అక్టోబర్ 4 :**
మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ రాము అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశంలో సమస్యలను పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ ఈటే రాము వివరించారు. సమస్యల పరిష్కారానికి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కాకపోతే ఎలా అని ప్రశ్నించారు. అధికారులు లేకపోతే గ్రామాలలో నెలకొన్న సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల తహసిల్దార్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో చెరువులు, వంకలు,వాగులలో ఉన్న ప్రభుత్వ భూమిని ఎవరైనా కబ్జా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు.అజెండా ప్రకారం ఎంపీడీఓ పార్థసారథి మాట్లాడుతూ మండలంలో జరిగిన అభివృద్ధిపైవివరించాలని అధికారులకు తెలిపారు. పలు శాఖ అధికారులు



బస్సు సర్వీసులను పునరుద్ధరించాలంటూ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న మండల నివాసి శివనాగిరెడ్డి





సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంపీపీ ఈటే రాము

మండల అభివృద్ధిపైన జరిగిన పనుల వివరాలను తెలియజేశారు. మండల కేంద్రంలో సోలార్ లైట్లు పనిచేయలేదు, చెత్త, మురుగునీరు రోడ్ల పైన ప్రవహిస్తున్న అధికారులు పట్టించుకోలేదని కో ఆప్షన్ సభ్యుడు సుభాహన్ సమావేశంలో అధికారుల దృష్టికి తెలిపారు. సర్వసభ్య సమావేశంలో శివ నాగిరెడ్డి వినతి పత్రం ద్వారా అధికారులకు వివరించారు . నంబుల పూలకుంట మండల కేంద్రం మీదుగా గతంలో ఉన్న బస్సు సర్వీసులను పునరుద్దించాలని కదిరి నుంచి తిరుపతి, శ్రీకాళహస్తి బస్సు సర్వీసులను ఏర్పాటు చేయాలన్నారు .విద్యార్థులు ,ప్రజలకు పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకున్న వారికి చాలా ఇబ్బందిగా ఉన్నది అలాగే బస్సులకు సమయపాలన లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఏపీ ఎస్ ఆర్టీసీ వారు చర్యలు తీసుకుని బస్సులు సమయపాలన పాటించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులకు నివేదికలు పంపించి ప్రయాణికులకు సౌకర్యంగా ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలోమండల వ్యాప్తంగా ప్లాస్టిక్ వాడకూడదని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రతిజ్ఞ చేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అయిన వైద్యం, పశు వైద్యుడు, రోడ్డు రవాణా అధికారులు సమావేశానికి హాజరు కాలేదని వారి పైన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ రాము,సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి మండల స్థాయిఅధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల అభివృద్ధి సీఎం చంద్రబాబు లక్ష్యం

## నాయకుడు చుక్కలూరు రామచంద్రారెడ్డి..

**యాడికి, అక్టోబర్ 4 :**
యాడికి మండలం వేములపాడు గ్రామంలో శనివారం ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ఆటో డ్రైవర్ల అందరి ఖాతాల్లో 15 వేల రూపాయలు చొప్పున జమ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్. తాడపత్రి ఎమ్మెల్యే జైసి అస్మిత్ రెడ్డి. తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి లకు వేములపాడు గ్రామం టిడిపి నాయకుడు చిక్కులు రామచంద్ర రెడ్డి తోపాటు ఆటో డ్రైవర్లు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకుంది . సమర్థవంతమైన నాయకత్వం ప్రణాళిక బద్ధమైన పాలన ఉంటే ఏ రాష్ట్రమైనా సుభిక్షంగా ఉంటుందని తెలిపారు శ్రీ శక్తి పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల్లో భరోసా నింపేందుకు "ఆటో డ్రైవర్ల సేవలో" అనే పథకాన్ని సార్వత్రిక ఎన్నికలలో హామీ ఇవ్వకపోయినా, ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ఎన్నికలలో ఇవ్వని హామీ ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి ఒకవైపు, సంక్షేమ ఒకవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని తెలిపారు, పలువురు ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం వల్ల ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడటాన్ని గమనించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం తొ చాలా ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి, రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి, తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారికి చేసి ప్రభాకర్ రెడ్డి గారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమలో చుక్కలూరు రామచంద్రారెడ్డి, బాలాజీ, ఉల్లికంటి కుమారు, ఉల్లికాంక్తి నాగరాజు, బి కుళ్లాయస్వామి, సుబ్బరాయుడు,కుళ్ళాయప్ప నాగరాజు తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


వేమలపాడులో చుక్కలూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సంబరాలు


వేమలపాడులో చుక్కలూరు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు

# గుత్తిలో ఆటో డ్రైవర్ల సంబరాలు

**గుత్తి, అక్టోబర్ 4:**
మండల కేంద్రంలోని గుత్తిలో శనివారం ఆటో డ్రైవర్లు స్థానిక టిడిపి నాయకులు ప్రభుత్వ అధికారులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అమలులో భాగంగా నెరవేరుతున్న మరో హామీ కార్యక్రమముగా మునిసిపాలిటీ పరిధిలో 258 మరియు రూరల్ కు సంబంధించి 258 మంది లబ్ధిదారులు ఆటో డ్రైవర్ల సేవలో పథకం లబ్ది రూ.15000 ఆర్థిక సహాయం ను మొత్తంగా రూ.77,40,000 డ్రైవర్ల అకౌంట్లకు జమ అయిన లబ్ధి కృతజ్ఞతతో డ్రైవర్లు తమ సంతోషాన్ని గుత్తి మండల టిడిపి ఇన్ ఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ బాగా స్వాములు టి.డి.పి, బిజేపీ, జనసేన వారికి తమ సంతోషాన్ని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద నుండి రాజీవ్ సర్కిల్, గాంధీ సర్కిల్ ఎం టీ ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి మునిసిపల్ కమీషనర్ లబ్ది పొందిన డ్రైవర్లకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వం వారు ప్రజలకు అన్ని విధాలా ఆర్థిక సహాయం చేస్తూ ఆర్థిక అభివృద్ధి కి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈరోజు డ్రైవర్ల ఆర్థిక సహాయం 15000 లబ్ది చేకూర్చారని తెలిపారు. ఇంకనూ అర్హత ఉన్న డ్రైవర్లు తమ సచివాలయ పరిధిలో సందర్శించి ప్రభుత్వ మార్గదర్శకల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ లబ్ది చేకూర్చడం జరుగుతుందని మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మెన్ జక్కల చెరువు ప్రతాప్, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ చికెన్ శీనా, మునిసిపల్ మేనేజర్ రాంబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు, జనసేన నాయకులు, కార్యకర్తలు, ఆటోడ్రైవర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.


గుత్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు , ప్రభుత్వ అధికారులు


పట్టణంలో సంబరాలు జరుపుకుంటున్న ఆటో డ్రైవర్లు , ప్రభుత్వ అధికారులు, టిడిపి నాయకులు

# కుష్టువ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన

**యాడికి, అక్టోబర్ 4 :**
పెద్దవడుగూరు మండల పరిధిలోని కిష్టపాడు ఆరోగ్య కేంద్ర పరిధి ఏ.తిమ్మాపురం గ్రామంలో శనివారం డిపిఎంఓ రామచంద్ర ప్రజలకు కుష్టువ్యాధి నిర్మూలన పైన అవగాహన కల్పించారు. తిమ్మాపురం గ్రామం లో ఇంటికెళ్లి ప్రతి ఒక్కరికి పరీక్షలు నిర్వహించారు. స్పర్శ లేని మచ్చలు, రాగి వర్ణం కలిగిన మచ్చలు , అరికాలు అరి పాదాలలో స్పర్శ లేని మచ్చలు ఉంటే వెంటనే క్రిష్టిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ రామచంద్ర .సిహెచ్ఓ గాయత్రి సూపర్వైజర్ ఓబులమ్మ ఏఎన్ఎం రంగమ్మ ఆశలు వరలక్ష్మి సునీత పాల్గొన్నారు.




పెద్దవడుగూరు మండలం ఏ తిమ్మాపురం గ్రామంలో కుష్టువ్యాధి నిర్మూలలపై ఇంటింటి సర్వే చేస్తున్న డిపిఎంవో రామచంద్ర

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ముద్దనూరు, అక్టోబర్ 4 :**
ముద్దనూరు మంగపట్నం రైల్వే లైన్ పరిధిలో రైలు క్రింద పడి శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. రైల్వే పోలీసుల సమాచారం మేరకు శనివారం ఉదయం 10 గంటల సమయంలో తిరుమల వెళుతున్న తిరుమల ప్యాసింజర్ ఎక్స్ప్రెస్ రైలు కిందపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతిని వివరాల కోసం దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


రైలు కింద పడి మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

# సమస్యలు లేని మండలంగా మార్చేందుకు సమష్టి కృషి

## మండల సర్వ సభ్య సమావేశం.. ఎంపీడీవో రాధాకృష్ణవేణి ..

**ముద్దనూరు, అక్టోబర్ 4 :**
ముద్దనూరును సమస్యలు లేని మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తూ అభివృద్ధి బాటలో నడిపించాలని మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ వేణి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీటీసీల ఆధ్వర్యంలోమండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు గ్రామాల్లో చేస్తున్న పలు అభివృద్ధి పనులపై వివరించారు. అయితే సమావేశంలో నల్లబల్లె గ్రామానికి చెందిన ఎంపీటీసీ సరస్వతి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అధికారులు ప్రజాప్రతినిధులకు తెలపకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను, సమావేశాలకు ప్రజా ప్రతినిధులకు పిలవాలని సభాధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లారు. అలాగే ఆర్టీసీ అధికారిని మాట్లాడుతున్న సమయంలో దినేపల్లి చెందిన ఎంపీటీసీ గత కొన్ని నెలలుగా విద్యార్థుల కోసం వేసిన బస్సు గ్రామాలకు వెళ్తున్న ప్రయాణికులకు, విద్యార్థులకు సరిపోవడంలేదని ఎన్నోసార్లు జమ్మలమడుగు ఆర్టీసీ డిపో అధికారులకు అర్జీల ద్వారా విన్నవించుకున్నా ఫలితం లేదని వెంటనే అనుకూలంగా బస్సును ఏర్పాటు చేయాలని తెలిపారు. వీటిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రాధాకృష్ణవేణి


మండల పమావేశంలో మాట్లాడుతున్న సభ్యులు


అమరవీరుడు హంపన్నకు నివాళులర్పిస్తున్న ప్రజా సంఘం నాయకులు ప్రభుత్వం అధికారులు

## అమరవీరుడు హంపన్నకు ఘన నివాళి

**గుత్తి, అక్టోబర్ 4:**
బ్రిటిష్ సైనికులతో పోరాడి ప్రాణాలు వదిలిన అమరవీరుడు హంపన్నకు శనివారం గుత్తిలో వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వ అధికారులు ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని అమరవీరుడు గూళ్ళ పాలెం హంపన్న సమాధి కి నివాళులు అర్పించిన మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా. ఈ కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ గూళ్ల పాలెం హంపన్న 1893 అక్టోబరు 4 న గుంతకల్లు రైల్వేస్టేషన్ మీదుగా సికిందరాబాద్ వెళ్తున్న ఆంగ్ల సైనికుల పటాలంలోని కొందరి దుష్ప్రవర్తనను, దురన్యాయాన్ని ప్రతిఘటించినందుకు రైల్వేగేటు కావలి (కీపర్) అయిన గొల్ల హంపన్నను కాల్చి చంపారు. వెల్లింగ్టన్ నుంచి సికిందరాబాద్ వెళ్ళేదారిలో గుంతకల్లు వద్ద పటాలం రైలు మారాల్సిరావడంతో వారు ఒక మిలటరీ బంగళాలో దిగారు. సాయంసమయంలో కొందరు మద్యపానం చేసి ఆ దారిగా వెళ్తున్న ఓ పడుచు, ముసలి స్త్రీలపై అత్యాచార యత్నం చేశారు. దానితో వారిద్దరూ పారిపోయి రైల్వేగేట్ కీపర్ గొల్ల హంపన్న శరణుకోరి, ఆయనకు కేటాయించిన చిన్న గదిలో దాక్కున్నారు. గది తలుపులు విరగ్గొట్టబోయి సాధ్యం కాకపోవడంతో తమను వారిస్తున్న గొల్ల హంపన్నను తుపాకీతో కాల్చి బంగళాకు పారిపోయారు. తుపాకీ పేలుడుకు దగ్గరలో రోడ్డు మేస్త్రీ, ఆ ఇద్దరు స్త్రీలు వెళ్లారు. రైల్వేపోలీసులు కూడా అక్కడికి వచ్చారు. ఆ రాత్రి జరిగిన గుర్తింపు కార్యకలాపంలో హంపన్న తానున్న నీరసస్థితిలో కాల్చినవానిని గుర్తించలేకపోయారు. తర్వాతిరోజు పొత్తకడుపుకింద, గజ్జదగ్గర ఇరుక్కున్న తుపాకీ గుండు ప్రభావం వల్ల హంపన్న మరణించారు. ఈ విధంగా హంపన్న గారి గురించిన వివరాలు కార్యక్రమంలో కమీషనర్ బి.జబ్బార్ మియా స్మరించారు. ఈ కార్యక్రమంలో హంపన్న కార్యక్రమ కమిటీ ఇస్మాయిల్, ప్రజా కళాకారులు సి.పి.ఐ నాయకులు రామదాసు , శ్రీనివాసులు యాదవ్, యోగా గురువు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం హంపన్న గ సమాదికి పూల మాల వేసి నివాళు లర్పించారు.


మాట్లాడుతున్న ప్రజా సంఘం నాయకులు

# సమస్యల పరిష్కారం కోసం 'కూటమిపై' పోరుకు సిద్ధం

## 7న ఛలో విజయవాడ విజయవంతం చేయండి.. ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, సి.రామచంద్రారెడ్డి

**బద్వేర్, అక్టోబర్ 4:**
విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వంపై పోరుకు సిద్ధమని ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 7వ తేదీ ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పాలకవర్గాలు ఘోరంగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని ఆశించారన్నారు. అప్పటి ప్రతిపక్ష హెూదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీల ఇచ్చారని, ఆ హామీలను నిజమని నమ్మి, కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని చెప్పిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చి 16 మాసాలకు కావస్తున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 2023 జూలై 1వ తేది నుండి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ వైపుగా చర్యలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాల్సిన డి.ఎ లు సైతం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో ఉన్నాయన్నారు. డి.ఎ లకు పెండింగ్ డి.ఏలు గా నామకరణం చేసిన ఘనత పాలకవర్గాలకే దక్కుతుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలోగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలన్నిటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలు మాత్రమే చెల్లించిందని, మిగతా 30 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని అసెంబ్లీ సాక్షిగా తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపించారు. తక్షణం పెండింగ్ డి.ఏ లతో పాటు, బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విషయంలో కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు. దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించడంలో పాలకవర్గాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యాశాఖలో నెలకొని ఉన్న అసంబద్దాలను తొలగించాలని, 72, 73, 74 జీవోలను అమలు చేయాలని వారు కోరారు. హై స్కూల్ ప్లస్ పాఠశాలలలో ఉపాధ్యాయ నియమకాలు చేపట్టి, హై స్కూల్ ప్లస్ పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్లో ఉన్న కారుణ్య నియమాకాలను తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. కరోనా మహమ్మారీతో మరణించిన ఉద్యోగుల కుటుంబాలు కారుణ్య నియమాకాలకు నోచుకోక దుర్భర జీవితాలను గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని వారు డిమాండ్ చేశారు. 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనే సుప్రీం తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు.

ఈ సమస్యల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీ విజయవాడలోని ధర్నా చౌక్ లో జరగబోయే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఎస్టీయూ, హెచ్ఎంఎ సంఘాల నాయకులు కె.సుధాకర్, కె.శ్రీకాంత్, ఎం.సుబ్బరాయుడు, ఎస్.దేవానందం, రమేష్ రాజా, టి.శ్రీనివాసులు, గంజి పెంచలయ్య, ఎస్.మస్తాన్ వలి, ఎద్దు జకరయ్య, వెంకటసుబ్బయ్య, పి.చక్రపాణి, మునెయ్య, లాజరయ్య, కొండయ్య, శేషాద్రి, విజయ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశమైన ఫ్యాప్టో నేతలు

## ఉపాధి పనుల పరిశీలన

**అట్లూరు అక్టోబర్ 4:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2026-27 సంవత్సరానికి గాను అట్లూరు మండలం నకు హార్టికల్చర్ 1750 ఎకరాలు ఇచ్చారు. అందులో భాగంగా 3 వ తేదీ నుంచి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహిస్తున్నారు. శనివారం బద్వేల్ క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ పి. మల్లేశ్వరరెడ్డి కమలకూరు, మన్యంవారిపల్లి, మాడపూరు గ్రామపంచాయతీలో గ్రామ సభలకు హాజరయ్యారు. ఉపాధి హామీలో దాదాపు 23 రకాల పండ్ల తోటలు, గులాబీ మల్లె తోటలు అవి కాకుండా కొత్తగా వెదురు కూడా ఉపాధి హామీ అమలవుతుందన్నారు. కావలసిన రైతులందరూ సంబంధిత డాక్యుమెంట్లను తయారు చేయించుకుని గ్రామపంచాయతీలోని ఫీల్డ్ అసిస్టెంట్కు గాని లేకపోతే మండలంలో ఏపీఓకు గాని ఇవ్వవలసిన దిగా తెలియజేశాడు ఈ గ్రామసభలో ఏపీవో చంద్రబాబు, ఈసీ సుధాకర్ , టీఏలు వినోద్ కుమార్, సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న బద్వేల్ క్లస్టర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ పి. మల్లేశ్వరరెడ్డి

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం మనదే

## రాష్ట్రంలో సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్.. ప్రభుత్వ వ్యతిరేక పాలనపై ప్రచారం చేయండి.. పార్టీ బలోపేతానికి కలసికట్టుగా నడుద్దాం.. వైసీపీ జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి..

**మదనపల్లె, అక్టోబర్ 4 :**
ఎన్నికల హామీలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సూపర్ సిక్స్‌తో పేదరిక నిర్మూలన అంటూనే అట్టర్ ఫ్లాప్ చేశారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు గుండ్లూరు షమీం అస్లం పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటి విస్తరణలో భాగంగా జాతీయ కమిటీ సభ్యులుగా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా మాజీ ఎండీసీ ఛైర్మన్ గుండ్లూరు షమీం అస్లంలను నియమిస్తూ ఆపార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నిసార్‌అహమ్మద్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక దేశాయ్ ఫంక్షన్‌హాల్‌లో అభినందనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడారు. ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ వ్యతిరేకతపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని, పార్టీ బలోపేతానికి అందరూ కలసికట్టుగా నడుద్దామని పేర్కొన్నారు. పదవులు అలంకారం కాదు. మరింత బాధ్యతలు పెంచాయి. పార్టీకి మూలస్థంబాలు కార్యకర్తలే. పార్టీ బలోపేతం చేయడంలో కార్యకర్త క్షేత్రస్థాయి నుంచీ కృషి చేయడం వలన నాయకులుగా ఎదుగుతారు. అలాంటి కార్యకర్తల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ.. అందరినీ కలుపుకుని పార్టీని మరింత ముందుకు నడిపించడానికి కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావం ఆరంభంలో తొలి కార్యకర్తగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఎమ్మెల్సీగా విజయం సాధించామని గుర్తుచేశారు. 2024 ఎన్నికలలో మదనపల్లె వైసిపి అభ్యర్థి నిసార్ అహమ్మద్‌కు 93 వేల పై చిలుకు ఓట్లు రావడం కార్యకర్తల కృషి ఫలితమే అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష హోదాలో ఉన్న కార్యకర్తలు ఆత్మధైర్యం కోల్పోకుండా ధైర్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించు కోవడానికి అందరు కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఎండీసీ మాజీ ఛైర్మన్ గుండ్లూరు షమీం అస్లం మాట్లాడుతూ.. పదవులు అలంకారం కాదని, కూటమిపై పోరాటం చేసే పార్టీలో కార్యకర్తలకు ద్వితీయశ్రేణి నాయకులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. మాజీ సీఎం జగనన్నను కూటమి ప్రభుత్వం ఏమిచేయలేక, ప్రధాన అనుచరుడు, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వారసుడు, మూడు పర్యాయాలు అశేషంగా రాజంపేట పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన ఎంపీ మిథున్‌రెడ్డిని లిక్కర్ స్కాన్ పేరుతో అరెస్టులు చేయడం, 71 రోజులు జైల్లో పెట్టడం అన్యాయం అన్నారు. జైలు నుంచీ విడుదలైన ఎంపీ మిథున్‌రెడ్డిని అశేష కార్యకర్తలచే రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకోవడం కూటమి ప్రభుత్వం కక్ష్య సాధింపుచర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. మదనపల్లె వైసీపీ ఇన్‌చార్జ్ నిసార్ అహమ్మద్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటడానికి సమన్వయంగా ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. మదనపల్లె వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నిసార్‌అహమ్మద్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావంలో ఎమ్మెల్సీగా, 2014లో ఎమ్మెల్యేగా మదనపల్లె నియోజకవర్గ ప్రజలలో సుపరిచితుడుగా, వైద్యరంగంలో ఉంటూ.. నాడు సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో దేశంలో మొట్ట మొదటిసారి ఏర్పడిన ఆరోగ్యశ్రీ, వైద్యవిధాన పరిషత్ డైరెక్టర్‌గా డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి సేవలను గుర్తించిన మాజీ సీఎం జగనన్న.. జాతీయ కమిటీలో సభ్యులుగా నియమించడం హర్షనీయం అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పార్టీలో ఫైర్ బ్రాండ్‌గా పేరొందిన మాజీ ఎండీసీ ఛైర్మన్ గుండ్లూరు షమీం అస్లం.. వార్డు కౌన్సిలర్ స్థానం నుంచీ మున్సిపల్ ఛైర్మన్‌గా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులై రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారని, ఆమెకు రాష్ట్ర స్థాయి వైసీపీ కమిటీ సభ్యులుగా నియమించడం అభినందనీయం అన్నారు. మదనపల్లె మున్సిపల్ ఛైర్మన్ వరపన మనూజరెడ్డి మాట్లాడారు. గత ముప్పై అయిదు సమవత్సరాలుగా వైద్యసేవలు చేస్తూనే, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో మంచి గుర్తింపు కలిగిన నాయకులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో పార్టీకి పెద్ధదిక్కుగా డాక్టర్ తిప్పారెడ్డి సేవలు మరింత ప్రజలకు అవసరం ఉందన్నారు. పార్టీలో జాతీయస్థాయి కమిటీ సభ్యులుగా నియమితులు కావడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిలర్‌గా నాలుగు పర్యాయాలు సేవలు అందించి, పేదప్రజలకు అందుబాటులో ఉంటున్న మాజీ ఎండీసీ ఛైర్మన్ గుండ్లూరు షమీం అస్లం రాష్ట్ర కమిటీ సభ్యులుగా నియమితులు కావడం హర్షనీయం అన్నారు. అనంతరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిసార్ అహమ్మద్, మున్సిపల్ ఛైర్మన్ మనూజరెడ్డిలు మొదటగా డాక్టర్ తిప్పారెడ్డి, షమీం అస్లాంలను ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజకవర్గం రామసముద్రం, నిమ్మనపల్లె, మదనపల్లె మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మదనపల్లె పట్టణ నాయకులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొని డాక్టర్ తిప్పారెడ్డి, షమీం అస్లంలను సన్మానించారు.


జాతీయ, రాష్ట్ర కమిటి సభ్యులు డాక్టర్ తిప్పారెడ్డి, షమీంఅస్లంను సన్మానిస్తున్న వైసీపీ ఇన్‌చార్జ్ నిసార్ అహమ్మద్, మున్సిపల్ ఛైర్మన్ మనూజరెడ్డి



అభినందన సభలో మాట్లాడుతున్న మాజీఎమ్మెల్యే , వైసీపీ జాతీయ కమిటీ సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎండీసీ ఛైర్మన్, వైసీపీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండ్లూరు షమీంఅస్లం

## మల్లి కోటేశ్వరరావుపై ఫిర్యాదుకు బారులుతీరిన బాధితులు

**గూడూరు, అక్టోబర్ 4 :**
విద్యుత్ శాఖ ఉద్యోగి మల్లి కోటేశ్వరరావుపై ఫిర్యాదు చేసేందుకు బాధితులు బారులుతీరారు. కాల్‌మనీ వ్యవహారంలో చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచనలతో కాల్‌నాగుపై నెల్లూరు రూరల్ డీఎస్పీ, మనుబోలు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గూడూరు వన్ టవున్, టూ టవున్, గూడూరు రూరల్ పోలీసు స్టేషన్‌లలో ఉదయం నుండి ఫిర్యాదుదారులు పిటిషన్లు చేతపట్టుకుని పడిగాపులు కాశారు. కాల్‌మనీ వ్యవహారంలో మల్లీ కోటేశ్వర రావుపై గతంలో గూడూరు టూ టవున్‌లో మూడు కేసులు ఉన్నాయి. కేసుపై లోతైన విచారణ జరపాలని, బాధితులకు న్యాయం చేయాలని నెల్లూరు జిల్లా ఎస్పీ డా. అజిత, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడులకు సోమిరెడ్డి సూచించారు. విద్యుత్ శాఖ ఉద్యోగి అయి ఉండి అధిక వడ్డీ తో విద్యుత్ శాఖ ఉద్యోగులనే వేధిస్తున్న కాల్‌మని మల్లి కోటేశ్వరరావుపై విద్యుత్ శాఖలో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు. నెల్లూరు జిల్లా రాపూరు సెక్షన్ కండలేరులో లైన్‌మెన్‌గా విధులకు హాజరుకాకున్నా జీతం ఎలా ఇస్తున్నారు, ఉన్నతాధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నిస్తున్నారు.


మాట్లాడుతున్న ప్రజా ఆత్మగౌరవేదిక నాయకులు

## ఆదోనిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**ఆదోని, అక్టోబర్ 4:**
ఆదోనిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారం దిశగా ప్రభుత్వం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. నల్లారెడ్డి, అధ్యక్షులు భీమిరెడ్డి, ఉపాధ్యక్షులు సోమశేఖర్ కోరారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఆదోనిలో తాగునీరు, రోడ్లు, కరెంటు సమస్యలు ఉన్నాయన్నారు. మాతా శిశు సంక్షేమం ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న చిన్న మార్కెట్ వద్ద ముఖ్యమైన రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా మారిందన్నారు. గుంతలు పూడ్చేందుకు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం విడ్డూరమన్నారు. అదేవిధంగా చిన్న మార్కెట్ సమీపంలో ఉన్న హాస్పిటల్ గేటు దగ్గర ఆ ప్రాంతమంతా కూడా వీధిలైట్లు లేకపోవడం చాలా బాధాకరమని ఈ విషయం పట్ల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. ప్రతి ఏరియాలో వీధిలైట్లు వేయాలన్నారు. చీకటిగా ఉండడంతో ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతారని రాత్రిపూట వాహనాలు నడుపుకుంటూ వచ్చేవారికి నడుచుకుంటూ వచ్చేవారిక ప్రమాదం జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే లేనిపక్షంలో ప్రజా ఆత్మగౌరవేదిక ఆధ్వర్యంలో ప్రతిపక్షాలను కలుపుకొని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోము, నటరాజు మునిస్వామి ,వీరమ్మ, మనోహర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రజా ఆత్మగౌరవేదిక నాయకులు

## ఏపీలో అభివృద్ధి పరుగులు
### మంత్రి ఎస్.సవిత..

**కడప, అక్టోబర్ 4:**
ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేతృత్వంలో అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ పరుగులు పెడుతోందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాయలసీమలో హార్టీకల్చర్ అభివృద్ధి చేసిన ఘనత టీడీపీదేనని, పులివెందులకు నీరిచ్చింది కూడా తామేనని స్పష్టంచేశారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామని, దీన్ని తట్టుకోలేక వైసీపీ విషం కక్కుతోందని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమంపై చర్చించడానికి సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. పులివెందులలో శనివారం నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో కలిసి ఇన్చార్జి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ, గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారన్నారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం

## ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ..

**గూడూరు, అక్టోబర్ 4 :**
కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేర్చిందని శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అన్నారు. 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని శనివారం శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమాం, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవ మినన్, గూడూరు డి ఎస్పీ గీత కుమారి, గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, గూడూరు ఆర్‌టివో బి. ఎస్. కె కిషోం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు, టీడీపీ నాయుకులు, కార్యకర్తలతో కలిసి చిల్లకూరు హైవే నుండి ఆదిశంకర కళాశాల వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆటో నడిపి అందరిని ఆకట్టుకొన్నారు. చిల్లకూరు హై వే నుండి ఆదిశంకర కళాశాల వరకు ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఆర్టివో లు ఆటో లో ప్రయాణం చేసారు.ఆటో డ్రైవర్లు భారీ ర్యాలీ లోజై తెలుగుదేశం పార్టీ. జై జై చంద్రబాబు నాయిడు, వర్ధిల్లాలి ఎమ్మెల్యే పా శిం సునీల్ కుమార్ నాయకత్వం అన్న నినాదాలతో ఆటో డ్రైవర్లు గూడూరు జాతీయ రహదారి పై హోరెత్తించారు.అనంతరంఆదిశంకర కళాశాల ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో అభివృద్ధి సంక్షేమాలను చేపట్టిందనీతెలిపారు.మహిళలకు స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందువలన ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడకూడదని వారి కుటుంబాలకు భరోసాగా 15000 అందించే కార్యక్రమం చేపట్టిందనీ తెలిపారు. ఎన్నికల పథకాలలో ఈ హామీ లేనప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డ్రైవర్ల కోసం ఈ పథకాన్ని అమలులోకి తెచ్చారు.గూడూరు నియోజకవర్గం వ్యాప్తంగా2455 మందికి గాను 3 కోట్ల 68 లక్షల 25 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. అందులో గూడూరు పట్టణంలో 352 మందికి గాను 52 లక్షల 80 వేల రూపాయలు, గూడూరు రూరల్ మండలం లో 722 మందికి గాను 1 కోటి 8 లక్షల30వేలరూపాయలు,చిల్లకూరు మండలం నందు 522 మందికి గాను 78 లక్షల 30 వేల రూపాయలు, కోట మండలం నందు 337 మందికి గాను 50 లక్షల 55 వేల రూపాయలు , వాకాడు మండలంలో 247 మందికి గాను 37 లక్షల 5 వేల రూపాయలు,చిట్టమూరు మండలం నందు 275 మందికి గాను 41 లక్షల 25 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం లో ఆటో కార్మికులకు 10 వేలు మాత్రమే అందించేది, కానీ కూటమి ప్రభుత్వం 15 వేల రూపాయలు అందిస్తుంది అన్నారు.ఆటో కార్మికులు కూటమి ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరారు.ఆర్ టి వో శాఖ అధికారులు ఆటో కార్మికులను వేదించ వద్దు అని కోరారు. గ్రీన్ టాక్స్ కూడ 12 వేల రూపాయలు నుండి 3 వేల రూపాయలు కు కూటమి ప్రభుత్వం తగ్గించింది.కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు వేధింపులు లేవు. గ్రీన్ ట్యాక్స్ లు, రోడ్ ట్యాక్స్ ల భయం లేదన్నారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక అందిస్తూ తలపెట్టిన ఆటో డ్రైవర్ల సేవలలో పథకం ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం యిచ్చిన దసరా కానుకగా అభివర్ణించారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు 260 కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం ఆటో సోదరులకు 435 కోట్లు ఆర్థిక సహాయం అందించిందన్నారు.. అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాలంటే భయపడాల్సిన పరిస్థితి ఉండేదని గుంతల రోడ్లు, పోలీసుల కేసులతో ఆటో తిప్పాలంటేనే భయపడే పరిస్థితి వుండేదన్నారు. గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు10 వేలు మాత్రమే యిస్తే కూటమి ప్రభుత్వం 15 వేలు యిచ్చి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ఈ పథకం ద్వారా తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,90,669 మంది డ్రైవర్లకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 2,64,197 మంది ఆటో డ్రైవర్లు, 20,072 మంది ట్యాక్సీ డ్రైవర్లు, 6,400 మంది మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 436 కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో లేనప్పటికీ, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పించే 'స్త్రీశక్తి' పథకాన్ని ప్రారంభించినప్పుడు ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ఆగస్టు 15న సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారమే ఇప్పుడు ఈ పథకాన్ని అమలు చేశారనీ ఎమ్మెల్యే తెలిపారు.
లబ్ధిదారులు తమ దరఖాస్తు స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా చెక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆధార్ నంబర్ ఉపయోగించి అధికారిక వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు. ఒకవేళ డబ్బులు జమ కాకపోయినా లేదా జాబితాలో పేరు లేకపోయినా, అవసరమైన పత్రాలతో సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో సంప్రదించి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా 2455 ఆటో కార్మికులకు 3 కోట్ల 68 లక్షల 25 వేల రూపాయల చెక్ ను అందజేసి ఆటో కార్మికులు తో సెల్ఫీ ఫోటో లు తీసుకున్నారు.
ఈ కార్యక్రమంలో శీలం కిరణ్ కుమార్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టాభి రామిరెడ్డి,జనసేన ఉమ్మడి నెల్లూరు ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్, బీజేపీ గూడూరు మండల అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, టీడీపీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర్ల రాజు, పట్టణ టీడీపీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, మైనార్టీ నాయుకులు ఎం. డి అబ్దుల్ రహీం, సద్దాం, అల్లి హుసేన్, పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, కోట మండల టీడీపీ అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,టీడీపీ మహిళ నాయకురాలు మట్టం శ్రావణి, గుండాల లీలావతి, గుండాల భారతి, కోడిపర్తి కల్పన, కోడిపర్తి శ్రీధర్, టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


ఆటో నడుపుతున్న గూడూరు ఎమ్మెల్యే డా: పాశం సునీల్ కుమార్

# ఆటోడ్రైవర్ల ఖాతాలో రూ.15 వేలు జమ

**ఎమ్మిగనూరు, అక్టోబర్ 4:**
'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి కుర్ణీ కల్యాణ మండపం వరకు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆటో డ్రైవర్లు , కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుర్ణీ కల్యాణ మండపం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువనేత నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా తొలి ఏడాది 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లో రూ.15వేల చొప్పున రూ.436 కోట్లు ప్రభుత్వం జమ చేసింది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 1,206 మందికి రూ.1.81 కోట్లు జమ అయ్యాయిఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి పార్టీల నాయకులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు



ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు, టిడిపి నేతలు, ప్రధాని, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

# అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక భజన

**గుత్తి, అక్టోబర్ 4:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు మరియు భజన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు .శనివారం భజన అనంతరం రాత్రి బిక్షా కార్యక్రమం గురుస్వామి వాసు దేవాన్ అయ్యప్ప బేకరివారిచే అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమానికి సహకరించిన వీరికి అయ్యప్ప స్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని హరిహరపుత్ర అయ్యప్ప స్వామి భజన బృందం కోరుకుంటుందనీ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అయ్యప్ప స్వామి భక్త మండల సభ్యులు పేర్కొన్నారు.


ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి.


ఆలయ ప్రాంగణంలో భజన చేస్తున్న భక్తులు


భిక్షా కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి భక్తులు

# దేశ చరిత్రలోనే ఆటో డ్రైవర్లకు అండగా నిలబడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

### మడకశిరలో ఆటో డ్రైవర్ల ర్యాలీ.. కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు పెద్దపీట.. నియోజకవర్గంలోని ఆటో కార్మికులకు ఒక సంవత్సరం బీమా సొమ్ము చెల్లింపు.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.. మాజీ ఎమ్మెల్సీ గుండుమల ..





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**రోళ్ల, అక్టోబర్ 4:**
దేశ చరిత్రలోనే ఆటో డ్రైవర్లకు అండగా నిలబడిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. మడకశిరలో ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మడకశిరలో ఆటో సేవ ఆటో డ్రైవర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రోడ్లు సరిగా ఉండేవి కావని, ఆటో డ్రైవర్ల మీద విపరీతమైన టాక్స్‌లు పెంచుతూ గత ప్రభుత్వం వేధింపులకు గురి చేసింది. పదివేల రూపాయలు ఆటో డ్రైవర్ల ఖాతాలో వేసి అనేక రూపాలలో టాక్స్ లు వసూలు చేసేది. పూట వి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా రోడ్డులను మరమ్మత్తు చేయడం జరిగింది, టాక్సులు పెంచకుండా మీకు ప్రభుత్వం అండగా నిలవడం జరిగిందని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి పథకం సంక్షేమం పేదలను దృష్టిలో పెట్టుకొని పేదరికం లేని సమాజం చూడాలని దృష్టిలో పెట్టుకునే వ్యక్తి అన్నారు. త్వరలో మడకశిర పట్టణంలో స్పెషల్ డ్రైవ్ పెట్టి ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ వంటి కార్యక్రమాలు హిందూపురం వెళ్లకుండా ఇక్కడే నిర్వహించే విధంగా ఏర్పాటు చేసే విధంగా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మీరు రికార్డులు సరిగా చూసుకోవాలని చూసుకుంటే ప్రతి ఒక్కరూ లబ్ధిదారులేనని ఆటో డ్రైవర్లకు సూచించారు. మడకశిరకు పరిశ్రమలు రాబోతున్నాయి డిఫెన్స్, టెలికాం ఫ్యాక్టరీ సోలార్ ప్రాజెక్ట్ వస్తున్నాయని అవన్నీ పూర్తయితే ఆటో డ్రైవర్లకు కూడా జీవన విధానం మెరుగుపడుతుందన్నారు. అమరాపురం చెరువుకూడా నీరు ఇస్తామని హామీ ఇచ్చాం మడకశిరకు సాగునీరు వస్తున్నాయి అమరాపురం చెరువుకు నీరు ఇవ్వడం జరుగుతుందన్నారు. సాగునీరు సమస్య ఉండదు తాగునీరు సమస్య ఉండదు . ఆటో డ్రైవర్లు చాలా నిజాయితీగా ప్యాసింజర్లు తమ వస్తువులను చాలాసార్లు మరచి వెళితే ఆటో డ్రైవర్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ప్యాసింజర్లు మరచిన వస్తువులను స్టేషన్లో ఇచ్చామన్నారు. నమ్మకంగా భద్రతగా ప్యాసింజర్లకు భరోసాగా ఆటో డ్రైవర్లు ఉంటారని వాళ్లకు భరోసాగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ డైరెక్టర్లు మున్సిపల్ చైర్మన్ సింగల్ విండో అధ్యక్షులు కన్వీనర్లు కౌన్సిలర్ క్లస్టర్ ఇంచార్జిలు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఆటో నడుపుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు. ఆటో డ్రైవర్లకు చెక్కు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

## వాల్మీకి జయంతి వేడుకలను బహిష్కరిస్తున్నాం

### మహర్షి జయంతిని మేమే నిర్వహించుకుంటాం.. మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుమ ప్రభాకర్..



**ముదిగుబ్బ, అక్టోబర్ 4:**
వాల్మీకి బోయ జాతి పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఎన్నికల్లో ఇచ్చిన మర్చిపోయారని వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనుమ ప్రభాకర్ అన్నారు. వాల్మీకి బోయలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న తర్వాతే మహర్షి వాల్మీకి జయంతిని ప్రభుత్వం నిర్వహించాలని, కాదని నిర్వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయలు బహిష్కరిస్తామన్నారు. వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్న ప్రకటన తెలుసుకుని సంఘం నాయకులు సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే మహర్షి వాల్మీకి జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలను బహిష్కరించాలని ఈ సందర్భంగా ఏకగ్రీవంగా తీర్మానించుకున్నట్లు తెలిపారు. సంఘం నిర్ణయ ప్రకారం, ఈ సంవత్సరం మహర్షి వాల్మీకి జయంతిని వాల్మీకులే తమ గ్రామాల్లో తమ సొంత నిధులతో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆత్మాభిమానంతో జరుపుకోవాలని మండల కమిటీలకు సూచించినట్లు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం వాల్మీకి బోయ గిరిజనుల సంబంధించిన రిజర్వేషన్ల అంశంలో చేసిన మోసాన్ని ఎండగట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్న ఇప్పటివరకు వాల్మీకి కార్పోరేషన్‌కు ఏ విధమైన నిధులు మంజూరు చేయకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందు ఎమ్మిగనూరు, ఆలూరు సభల్లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే సత్యపాల్ కమిషన్‌ను అమలుచేసి, వాల్మీకి బోయలను గిరిజన తెగల జాబితాలో చేర్చుతాం అని హామీ ఇచ్చి మా ఓట్లు దండుకొని పదవి చేపట్టాక మా సమస్యలను గాలికొదిలేశారన్నారు. నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి వాల్మీకుల అభ్యున్నతికి పెద్ద విజయంగా చూపించడం దారుణమన్నారు. ప్రభుత్వ చర్యల పట్ల నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి బోయలందరూ బహిష్కరించాలని, తమ గ్రామాల్లో, వీధుల్లో ఆత్మగౌరవంతో ఏకత్వంతో, భక్తితో మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకోవాలని మహర్షి వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు.



రైతుల సమక్షంలో పంట సర్వే చేస్తున్న అధికారులు


## సిద్దేశ్వర దుర్గలో పంట సర్వే

**అమరాపురం అక్టోబర్ 4:**
మండల సరిహద్దు ప్రాంతంలోని సిద్దేశ్వర దుర్గ గ్రామ పంచాయతీ రైతుల సమక్షంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారులు మరియు రెవెన్యూ శాఖ అధికారులు పంట సర్వే చేశారు. ఈ సందర్భంగా, పంట సర్వే కోసం ఎంపిక చేయబడిన రైతుల అన్ని భూములలో వేరుశనగ పంటను యాదృచ్ఛికంగా మూల్యాంకనం చేశారు. 400 గ్రామాల్లో ఒక కిలో వేరుశనగ ఉత్పత్తి అయింది. ఇది చాలా కరువు ప్రభావిత ప్రాంతంలో వచ్చే అంచనా. పంట బీమా తీసుకున్న రైతులకు 100 శాతం పంట బీమా పరిహారం ఇవ్వాలి, మరియు ప్రభుత్వం వెంటనే చల్లకెరె తాలూకాను కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించాలి. ఈ సందర్భంగా, జిల్లా కిసాన్ యూనిట్ అధ్యక్షుడు నాగరాజ్ పరశురాంపూర్ భీమా అధికారి బొమ్మేష్ రెవెన్యూ అధికారి జయంత్ గ్రామసేవక్ నాగరాజ్ రైతు నాయకుడు రమేష్, జానీ శివన్న, దేవరాజ్, సదానంద తిప్పేస్వామి సిద్దేశ్వర దుర్గ హనుమంతరెడ్డి చిట్టయ్య ఏజెంట్ శివన్న నాగారెడ్డి మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఉత్సవం

### శోభాయమానంగా దుర్గామాత అలంకరణలు .

**బత్తలపల్లి, అక్టోబర్ 4:**
బత్తలపల్లి మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో దసరా ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకరణలతో భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు సమిష్టిగా పాల్గొని దుర్గామాత ఉత్సవాన్ని కనుల పండుగగా మార్చారు. ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ పెరిగి, మహిళలు సంప్రదాయ వేషధారణలో దుర్గామాతకు బోనాలు, పసుపు, కుంకుమ, నైవేద్యాలు సమర్పించారు. సాయంత్రం వేళ భక్తి సంగీతం నడుమ దుర్గామాత ఊరేగింపును భవ్యంగా నిర్వహించారు. గ్రామం నడి ఒడ్డున నుంచి ప్రారంభమైన ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా కొనసాగి తిరిగి ఆలయంలో ముగిసింది. ఈ సందర్భంగా డప్పు బృందాలు, భజన బృందాలు, కొలాటాలు, మహిళల హారతులు ఉత్సవ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా మార్చాయి. గ్రామ యువతులు, పిల్లలు దుర్గామాత వాహనాన్ని అలంకరించడంలో చురుకుగా పాల్గొన్నారు. స్థానిక పెద్దలు,మహిళా సంఘాల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఉత్సవాన్ని వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచీ భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.



ప్రత్యేక అలంకరణలో అమ్మవారి విగ్రహం



లింగారెడ్డిపల్లిలో భక్తుల నడుమ అమ్మవారి విగ్రహం ఊరేగింపు

# ఆటో డ్రైవర్ కష్టాల నుంచి ఈ పథకం పుట్టింది

### కూటమి ప్రభుత్వం సిక్సర్ల మీద సిక్సర్లు కొడుతోంది. మీ నుంచి ఆశించేది మీ మద్దతు, అభినందనలు మాత్రమే .. ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్..



కార్యక్రమంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

**బత్తలపల్లి, అక్టోబర్ 4 :**
ఆటో డ్రైవర్ల సేవలో పథకం ఆటో డ్రైవర్ల కష్టాల నుంచి పుట్టిందని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో ఈ పథకం ప్రారంభం ఘనంగా జరిగింది. ముందుగా మార్కెట్ యార్డ్ వద్ద నుంచి టిడిపి, బిజెపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు హరీష్, శేఖర్‌తో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రవాణాశాఖ అధికారులు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్లకు ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. మొత్తం నియోజకవర్గంలో 1130 మంది లబ్ధిదారుల ఖాతాలో రూ. 1.69కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారి కష్టాలు చూసి సూపర్ సిక్స్ హామీలను ప్రకటించారన్నారు. అలాగే ఇప్పుడు అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలు ప్రజల నుంచి వచ్చాయన్నారు. ఆటో డ్రైవర్లు పడుతున్న కష్టాన్ని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ స్వయంగా చూశారన్నారు. అందుకే ఈ పథకాన్ని తీసుకొచ్చినట్లు శ్రీరామ్ తెలిపారు.ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా చేయూతనందించాలన్న ఉద్దేశంతోనే పథకం తీసుకొచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా ఎంతో కొంత వారికి ఊరట లభిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికే పథకాల రూపంలో సిక్సర్ల మీద సిక్సర్లు కొడుతోందని.. అయితే ఎవరికైనా కావాల్సింది ప్రజల నుంచి అభినందనలు సహకారం అని అన్నారు. తమ ప్రభుత్వం కూడా ప్రజల నుంచి సహకారం మాత్రమే కోరుతోందని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. మీ సహకారంతో మరింత ముందుకు వెళ్లే విధంగా ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.ఈరోజు ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం అన్నది చాలా ఉపయోగపడుతుందన్నారు. దీనిపై డ్రైవర్లు కూడా సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు.




ఆటో డ్రైవర్లతో కూటమి నాయకులు



రికార్డులను పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

## రత్నగిరి పాఠశాల తనిఖీ

### చేసిన ఎంఇఓ శ్రీధర్ ..

**రోళ్ల, అక్టోబర్ 4:**
మండల పరిధిలోని రత్నగిరి ప్రాథమిక పాఠశాల ను శనివారం ఎం ఇ ఓ శ్రీధర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డ్స్ ను తనిఖీ చేసి తగు సూచనలు చేశారు. ఎగ్స్, చిక్కీస్, రైస్ , రాగిజవ రిసెప్ట్స్ అన్ని సమయానికి డౌన్లోడ్ చేయాలని చెప్పారు, అలాగే మధ్యాహ్న భోజన తయారీ విధానాన్ని పరిశీలించారు. తరగతి గది శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు, అలాగే పిల్లలను ప్రశ్నించి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకొని తగిన సూచనలు



వంట వార్పును పరిశీలిస్తున్న ఎంఇఓ శ్రీధర్

## రోడ్డు భద్రత పట్ల అవగాహన అవసరం

### సీఐ రాజకుమార్ ..

**రోళ్ల, అక్టోబర్ 4:**
రోడ్డు భద్రత పట్ల,గ్రామాల్లో ఎలాంటి గొడవలకు అస్కారం లేకుండా శాంతియుతంగా మెలగాలని సీఐ రాజకుమార్ సూచించారు. మండల పరిధిలోని అవినకుంట గ్రామంలో శనివారం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజల ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ ఒక్కటేనని, అందరూ కలిసి మెలసి సామరస్యంగా జీవించాలని ఘర్షణకు తావివ్వవద్దన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ హీదాయుతుల్లా పాల్గొన్నారు.



చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాజకుమార్

# సత్ప్రవర్తనతో మెలగాలి

### ఫిర్యాదుల పెట్టెను సద్వినియోగం చేసుకోండి .. సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ ..

**హిందూపురం, అక్టోబర్ 4 :**
కారాగారాల నుండి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కారాగారంలో ఉన్న రిమాండ్ ఖైదీలు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటున్నారు, ఎలాంటి తప్పులు చేసి జైలుకు వచ్చారు అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే న్యాయవాదులు ఉన్నారా, ప్రతివారం వైద్య సేవలను నిర్వహిస్తున్నారా, జైలు సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారా అన్న విషయాలపై ఆరా తీశారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు వస్తుంటారని, కనీసం ఇప్పటి నుండినైనా మార్పు రావాలన్నారు. జైళ్లకు రావడం వల్ల ఆర్థికంగా దెబ్బతినడంతో పాటు కుటుంబ గౌరవ మర్యాదలు కూడా దెబ్బతింటాయన్నారు. సమాజంలో అలాంటి వ్యక్తుల పట్ల చిన్నచూపు చూస్తారని తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఉద్దేశంతోనే ఫిర్యాదులు పెట్టెను ఏర్పాటు చేయడం జరిగిందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ ఎలాంటి సమస్య ఉన్నా కాగితంపై రాసి ఫిర్యాదుల పెట్టెలో వేయాలన్నారు. నీటి సమస్య ఉన్న, వైద్య సదుపాయాలు లేకపోయినా, సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్న, నాణ్యమైన ఆహారాన్ని అందించక పోయినా ఫిర్యాదు చేయవచ్చని న్యాయమూర్తి తెలిపారు. అర్హత ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. 90 రోజులకు పైగా జైలులో ఉన్న రిమాండ్ ఖైదీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ఛార్జ్ షీట్ దాఖలు చేసి ఉంటే ఖచ్చితంగా బెయిల్ వస్తుందని తెలిపారు. ఉపకారాగార అధికారులు కుటుంబ సభ్యులను కలిసేందుకు అవకాశం కల్పిస్తున్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా వైద్యులు పరీక్షల నిమిత్తం రావడం లేదని తెలుసుకున్న న్యాయమూర్తి వెంటనే లిఖిత పూర్వకంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారాధికారి హనుమప్ప, న్యాయవాది నవేరా, లోక అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు, పారా లీగల్ వాలంటీ తదితరులు పాల్గొన్నారు.



ఉపకారగారంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్ల నాయక్



# నిశ్చితార్థంతో పుకార్లకు ఫుల్ స్టాప్..

కొంతకాలంగా ప్రేమలో ఉన్న విజయ్ దేవరకొండ, రష్మిక త్వరలో వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఇరు కుటుంబాలు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో హైదరాబాద్‌లో వీరి నిశ్చితార్థం శుక్రవారం జరిగినట్లు సమాచారం. ఇరువురి కుటుంబాలు పెళ్లి ఏర్పాట్లలో నిమగ్నమవుతుండగా, ఫిబ్రవరిలో ఈ జంట పెళ్లి పీటలెక్కబోతుందని విశ్వసనీయ సమాచారం. ప్రముఖ సినీ, రాజకీయ, వ్యాపార రంగానికి చెందినవారంతా ఆ వివాహ వేడుకలో పాల్గనే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక ఇప్పటికే కలిసి నటించిన గీతగోవిందం, డియర్ కామ్రేడ్ సినిమాల ద్వారా రొమాంటిక్ కెమిస్ట్రీతో మిలియన్ల అభిమానులను ఆకట్టుకున్నారు. అప్పట్నుంచి వీరి జంటపై అభిమానుల్లో ఒక ప్రత్యేకమైన అటాచ్‌మెంట్ ఏర్పడింది. ఇప్పుడు వీరి వివాహం అధికారికమవుతుందన్న వార్తతో సోషల్ మీడియాలో అభిమానులు ఆనందంతో మునిగిపోయారు.

# ఇబ్బందులు చెబితే నమ్మరు

జాన్వీ నెపోటిజం, సినీ నేపథ్యం పదాలు ఇండస్ట్రీలో ఎప్పుడూ వినిపిస్తూనే ఉంటాయి. బయటి వ్యక్తులు పరిశ్రమలో గుర్తింపు తెచ్చుకోవడానికి ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కోవాలని స్టార్స్ సైతం అంగీకరిస్తుంటారు. తాజాగా ఈ అంశంపై జాన్వీకపూర్ ఓ చర్చలో మాట్లాడారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారని కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. 'ఇన్‌సైడర్ అవుట్‌సైడర్' చర్చలో పాల్గొన్న జాన్వీకపూర్ నటీనటులను బయట వ్యక్తులు, సినీ పరిశ్రమకు చెందినవారు అని విభజించడం తనకు ఇష్టం లేదన్నారు. బయట నుంచి పరిశ్రమకు వచ్చినవారితో ఇండస్ట్రీ వారి కష్టాలను పోల్చడం అన్యాయమని అన్నారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయి. వాటిని వినడానికి కూడా ఎవరూ ఆసక్తి చూపరు. అయినా ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కిడ్స్ ఎవరూ కష్టాలు పడ్డామని చెప్పరు. ఎందుకంటే బయటి వారితో పోల్చితే వారికి లభించిన సౌకర్యాలకు వారెప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటారు. అలాకాకుండా 'మేం ఇంత కష్టపడుతున్నాం' అని చెబితే ఎవరూ వినరు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు ఇండస్ట్రీలో గుర్తింపుతెచ్చుకోవాలంటే ఎన్నో పోరాటాలు చేయాలని నేనూ అంగీకరిస్తాను. ఆ పోరాటాలు స్టార్ కిడ్స్‌కు అర్థం కావని జాన్వీ తెలిపారు. శ్రీదేవి (÷ూసతిట|లతి) కుమార్తెగా వెండితెరకు పరిచయమై.. మంచి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు జాన్వీకపూర్. ఉత్తరాదితో పాటు దక్షిణాదిలోనూ అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె నటించిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.



వీరసింహారెడ్డి' విజయం తర్వాత కథానాయకుడు నందమూరి బాలకృష్ణ.. దర్శకుడు గోపీచంద్ మలినేని మరోసారి కలిసి పని చేయనున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కనున్న ఈ సినిమాని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఈనెల 24న పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు విజయ దశమి సందర్భంగా ప్రకటించారు. చారిత్రక అంశాలతో ముడిపడిన యాక్షన్ కథతో రూపొందనున్న చిత్రమిది. బాలకృష్ణ ఇందులో మునుపెన్నడూ చూడని

శక్తిమంతమైన పాత్రలో.. సరికొత్త లుక్‌తో కనిపించనున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు ముగింపు దశలో ఉన్నాయని చిత్ర బృందం తెలిపింది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు. ఇక ప్రస్తుతం బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2: తాండవం' సినిమాని డిసెంబరు 5న థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు దసరా సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల తేదీతో కూడిన కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాకి బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తుండగా.. రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు.




# గోపిచంద్ మలినేనితో బాలయ్య సినిమా



# జోష్‌మీదున్న ధనుష్

ఈ ఏడాది సౌత్ హీరోల నుంచి వరుస సినిమాలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి. అదే తరహాలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ నటుడు ధనుష్ కూడా హిట్ ఫట్ తో సంబంధం లేకుండా తన సినిమాలతో జెట్ స్పీడ్‌లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే కుబేర, ఇడ్లీ కొట్టు సినిమాలను ఈ ఏడాదిలోనే రిలీజ్ చేసిన ధనుష్, వీటి తర్వాత కూడా వెనక్కి తగ్గకుండా మరిన్ని ప్రాజెక్టులను రెడీ చేస్తున్నాడు. బాలీవుడ్‌లో తన మరో సినిమా తేరే ఇష్క్ మైన్ ÷నైల్ స్టేజ్‌కి చేరుకుంది. ఈ చిత్రం నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. తమిళ సినిమాలతో పాటు హిందీ సినిమాల్లో కూడా తనకంటూ ఓ ప్రత్యేకమైన మార్కెట్ ఉన్న ధనుష్, ఈ మూవీతో బాలీవుడ్ ఆడియన్స్‌ను మళ్లీ ఆకట్టుకోబోతున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత ఎక్కువ గ్యాప్ లేకుండానే తన 54వ సినిమా కూడా థియేటర్లలోకి రానుంది. దర్శకుడు విగ్నేష్ రాజా తెరకెక్కిస్తున్న ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఇటీవలే పూర్తి అయ్యింది. అందువల్లే ఫిబ్రవరి 2026 లో ఈ సినిమా రిలీజ్ చేయాలని మేకర్స్ ఇప్పటికే నిర్ణయించుకున్నారని సమాచారం. ఇలా వరుస సినిమాలను ఎ÷-లాన్ చేస్తూ, రిలీజ్ చేసేందుకు సిద్ధం అవుతున్న ధనుష్ తన కెరీర్ పేస్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఒకేసారి తమిళం, హిందీ సినిమాలు చేస్తూ, విభిన్న జానర్స్‌లో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తున్న ధనుష్ రాబోయే నెలల్లో ఫ్యాన్స్‌కి నిజంగానే ఫుల్ మాస్ ట్రీట్ ఇవ్వబోతున్నాడు.

# పవన్‌తో దిల్‌రాజు సినిమా

టాలీవుడ్ లో మరో క్రేజీ కాంబినేషన్ కు రంగం సిద్ధమవుతోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మరోసారి చేతులు కలపబోతున్నారు. వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన 'వకీల్ సాబ్' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే ఫార్ములాను రిపీట్ చేస్తూ, మరో ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మించడానికి దిల్ రాజు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, నిర్మాత దిల్ రాజు ఇటీవలే పవన్ కళ్యాణ్ డేట్స్ ను ఖరారు చేసుకున్నారు.'వకీల్ సాబ్' మాదిరిగానే, బలమైన సోషల్ మెసేజ్ తో పాటు, పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్ కు, ఆయన అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉండేలా ఈ సినిమాను రూపొందించాలని ఆయన భావిస్తున్నారు. కమర్షియల్ అంశాలు పుష్కలంగా ఉంటూనే, కథలో ఒక సందేశం ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం దిల్ రాజు ప్రస్తుతం సరైన కథ, దర్శకుడి కోసం అన్వేషణలో ఉన్నారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' రిలీజ్ కి రెడీ అవుతోంది. దిల్ రాజు సినిమా త్వరలోనే సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ వార్త తెలియగానే పవర్ స్టార్ అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి. 'వకీల్ సాబ్' వంటి మరొక పవర్-ప్యాక్డ్ పెర్ఫార్మెన్స్ ను తమ అభిమాన నటుడి నుంచి ఆశిస్తున్నారు.



Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.